Digital, tmedia.net.in

# టీ-మీడియా

నిజం మా లక్ష్యం... ప్రజలే మా శక్తి...
11వ వార్షికోత్సవం 2016 - 2026
మీ ఆదరణ... మా ప్రేరణ... ధన్యవాదాలు!

సంపుటి : 8
సంచిక : 319
పేజీలు : 4
సోమవారం-22 జూన్, 2026

మెయిన్ ఎడిషన్
సామాజికం.. ప్రజల పక్షం...

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## భార్యాభర్తల మధ్య గొడవ

- ఇద్దరు చిన్నారులు మృతి

**టి మీడియా, జూన్ 21 ,ఖమ్మం రూరల్ :**



భార్యభర్తల మధ్య గొడవ అభం, శుభం తెలియని ఇద్దరు చిన్నారుల ప్రాణాలను బలితీసుకుంది. ఈ విషాదకర సంఘటన ఖమ్మం జిల్లాలో చోటు చేసుకుంది. ఇద్దరు పిల్లలకు పురుగుల మందు తాగించి తల్లి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఇద్దరు చిన్నారులు వేదిక్(7), తనిష్క్(5) మృతి చెందగా తల్లి పరిస్థితి విషమంగా ఉంది. గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారమిచ్చారు. తల్లి పరిస్థితి విషమంగా ఉండటంతో ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించారు. .లింగరాజు-స్వాతి దంపతులకు ఇద్దరు కుమారులు.. గత రెండు సంవత్సరాలుగా ఖమ్మం నగరంలోని పంపింగ్ వెల్ రోడ్ లో నివాసం ఉంటున్నారు..వీరిది ఏదులాపురం మున్సిపాలిటీ లోని గుర్రాలపాడు స్వగ్రామం .గుర్రాలపాడు లో ఉందామని భర్త చెప్పడంతో ఇద్దరి మధ్య కలహాలు. భర్త బయటకు వెళ్లిన సమయంలో పిల్లలకు అన్నంలో ఎలుకల మందు కలిపి తినిపించిన తల్లిబిడ్డలకు ఎలుకల మందుఇచ్చి చంపిన కసాయి తల్లి.

# పూర్తైన నీట్-యూజీ
# రీ ఎగ్జామ్

## 20 లక్షలకుపైగా అభ్యర్థులు హాజరు

- విదేశాల్లోని 14 సెంటర్లలో పరీక్ష నిర్వహణ

**టి మీడియా, జూన్ 21,ఢిల్లీ బ్యూరో**

: ఆదివారం దేశవ్యాప్తంగా నిర్వహించిన నీట్? 2026 రీ-ఎగ్జామ్? విజయవంతంగా ముగిసిందని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్?టీఏ) అధికారికంగా ప్రకటించింది. మన దేశంలోని 5,440 కేంద్రాలతో పాటు, విదేశాల్లోని 14 కేంద్రాల్లో ఈ పరీక్షను నిర్వహించారు. హిందీ, ఇంగ్లీష్?తోపాటు మొత్తం 13 భాషల్లో ఈ పరీక్ష జరిగిందని ఎన్?టీఏ పేర్కొంది. దేశవ్యాప్తంగా పలు ప్రభుత్వ సంస్థలు, విద్యాసంస్థలు, సిబ్బంది సమన్వయంతో చేసిన కృషి వల్లే ఈ పరీక్షను విజయవంతంగా నిర్వహించగలిగామని ఎన్?టీఏ తెలిపింది. ఈ పరీక్షలో 10వేల మందికిపైగా దివ్యాంగులైన అభ్యర్థుల కోసం విస్తృతమైన ఏర్పాట్లు చేశామంది. అలాగే తీవ్రమైన అనారోగ్య సమస్యలు ఉన్న సుమారు 81 మంది అభ్యర్థుల కోసం ప్రత్యేక నిబంధనలు అమలు చేసినట్లు వెల్లడించింది. వీరిలో రోడ్డు ప్రమాదం నుంచి కోలుకుంటున్న ఒక విద్యార్థి, అలాగే కీమోథెరపీ చికిత్స పొందుతున్న మరొక విద్యార్థి కూడా పరీక్షకు హాజరయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్లు పేర్కొంది.

**భారీ భద్రత ఏర్పాట్లు**

పరీక్షను పారదర్శకతను పెంచేందుకు, భద్రతను కట్టుదిట్టం చేసేందుకు ఆధార్? ఆధారిత బయోమెట్రిక్?, ముఖ గుర్తింపు విధానాన్ని ఉపయోగించారు. పరీక్ష కేంద్రాల వద్ద సీసీటీవీ మానిటరింగ్, సిగ్నల్ జామర్లు, రాష్ట్ర పోలీసుల సహకారంతో రెండు అంచెల తనిఖీలను అమలు చేశారు. సీసీటీవీ విజువల్స్?ను నిరంతరం పర్యవేక్షించేందుకు ఎన్?టీఏ ప్రధాన కార్యాలయం, విద్యామంత్రిత్వశాఖ, ఉన్నత విద్యాశాఖ పరిధిలోని 34 కేంద్ర విద్యా సంస్థలు, అలాగే అన్ని రాష్ట్రాలు, జిల్లా కలెక్టరేట్లలో 'కమాండ్? అండ్ కంట్రోల్ సెంటర్లు' ఏర్పాటు చేశారు.

**20 లక్షలకు పైగా హాజరు**

నీట్? పేపర్ లీక్ తర్వాత రీ-ఎగ్జామ్?ను కేవలం 37 రోజుల వ్యవధిలోనే ప్లాన్ చేసి నిర్వహించారు. ఇందుకోసం దేశవ్యాప్తంగా పోలీసులు, అబ్జర్వర్లు, పరీక్ష సిబ్బందితో కలిపి దాదాపు 7 లక్షల మంది అధికారులను రంగంలోకి దించినట్లు ఏజెన్సీ వెల్లడించింది. దాదాపు 20 లక్షలకు పైగా అభ్యర్థులు ఈ పరీక్షకు హాజరయ్యారని పేర్కొంది. సాధారణ అభ్యర్థులకు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5.15గంటల వరకు పరీక్ష జరగ్గా దివ్యాంగులకు సాయంత్రం 6.20గంటల వరకు పరీక్ష నిర్వహించామని తెలిపింది.

**ఫిజిక్స్ పేపర్ టఫ్‌గా ఉంది!**

కాగా, నీట్? రీ-ఎగ్జామ్?పై అభ్యర్థుల నుంచి భిన్నమైన స్పందనలు వచ్చాయి. ఓవరాల్?గా ప్రశ్నాపత్రం సాధారణంగానే ఉందని చాలా మంది విద్యార్థులు తెలిపారు. అయితే గత పరీక్షతో పోలిస్తే, ఈసారి ఫిజిక్స్? సెక్షన్? చాలా కఠినంగా ఉందని మరికొందరు విద్యార్థులు పేర్కొన్నారు. "పరీక్ష





సాధారణంగానే ఉంది. కాకపోతే ఫిజిక్స్ పేపర్ కాస్త లెంగ్తీగా ఉంది. గతంలో కంటే కొంచం కఠినంగా అనిపించింది. అయితే బయాలజీ బాగుంది. కెమిస్ట్రీ ప్రశ్నలు సాధారణంగానే ఉన్నాయి" అని చాలా మంది చెప్పారు.

మరొక అభ్యర్థి మాట్లాడుతూ, "గత పరీక్ష కంటే ఇది కొంచెం కష్టంగా అనిపించింది. ఇది నా మొదటి ప్రయత్నం. నాకు దాదాపు 500 మార్కులు వచ్చే అవకాశం ఉంది. పరీక్ష కేంద్రం లోపల ఏర్పాట్లు అన్నీ బాగున్నాయి" అని చెప్పాడు.

### పేపర్ లీక్ వివాదం

మే 3న నిర్వహించిన నీట్-యూజీ పరీక్ష పేపర్ లీకైంది. దీంతో చీూా ఆ పరీక్షను రద్దు చేసి ఇవాళ మళ్లీ నిర్వహించింది. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని పరీక్ష సజావుగా సాగేందుకు జాతీయ పరీక్షల సంస్థ-ఎన్?టీఏ భారీ ఏర్పాట్లు చేసింది. 1.38 లక్షలకుపైగా సీసీ కెమెరాలు, 51వేలకుపైగా జామర్లను ఏర్పాటు చేసింది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ దిల్లీ ఓఖ్లాలోని ఎన్?టీఏ ప్రధాన కార్యాలయంలో ఉండి పరీక్ష నిర్వహణపై నిరంతరం సమీక్ష జరిపారు. కోల్‌కతా నుంచి దిల్లీ ఐజీఐ విమానాశ్రయానికి మధ్యాహ్నం ఒంటి గంటకు వచ్చిన ప్రధాని మోదీ తన వల్ల నీట్ రాసే విద్యార్థులకు ఇబ్బంది కలగకూడదని నేరుగా ఇంటికి వెళ్లకుండా చాలా సమయం విమానాశ్రయంలోనే ఉండిపోయారు. కాగా ఈ కేసును దర్యాప్తు చేస్తున్న సీబీఐ, ఇప్పటికే పలువురు నిందితులను అరెస్ట్ చేసింది.

## బసవతారకం ఆసుపత్రి రజతోత్సవ వేడుకలు

- పాల్గొననున్న చంద్రబాబు

**టి మీడియా, జూన్ 21, హైదరాబాద్ బ్యూరో:**

పేద, ధనిక అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరికీ అత్యాధునిక క్యాన్సర్ వైద్యాన్ని అందుబాటు ధరల్లో అందించాలనే ఆశయంతో ప్రారంభమైన 'బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్' విజయవంతంగా 25 వసంతాలు పూర్తి చేసుకుంది. ఈ సిల్వర్ జూబ్లీ (రజతోత్సవ) మైలురాయిని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని హెచ్‌ఐసీసీ నోవోటెల్‌లో సోమవారం ఘనంగా వేడుకలు జరగనున్నాయి. ఆసుపత్రి ఛైర్మన్,



ప్రముఖ నటుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో జరగబోయే ఈ వేడుకకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా విచ్చేయనున్నారు.

**100 నుంచి 650 పడకల ప్రస్థానం**

టాలీవుడ్ లెజెండ్, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు గారు తన సతీమణి బసవతారకం గారి చివరి కోరిక మేరకు ఈ ఆసుపత్రి నిర్మాణానికి పునాది వేశారు. సామాన్యులకు సైతం క్యాన్సర్ వైద్యం అందాలన్న లక్ష్యంతో 1988లో ఆయన అంకురార్పణ చేశారు. ప్రవాస భారతీయులు, వైద్య ప్రముఖులు, ఎందరో దాతల

మిగతా 4లో..

## రాష్ట్రవ్యాప్తంగా యోగా దినోత్సవ వేడుకలు



- ఉత్సాహంగా పాల్గొన్న ప్రజాప్రతినిధులు

**టి మీడియా, జూన్ 21, హైదరాబాద్ బ్యూరో:**

శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకొని, ఒత్తిడిని జయించేందుకు యోగా ఒక అద్భుతమైన దివ్య ఔషదం. ఉరుకులు, పరుగుల జీవితంలో కాస్త ఉపమశమనం పొందడానికి యోగా ఎంతో సాయపడుతుంది. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణవ్యాప్తంగా ఘనంగా వేడుకలు జరగగా, పలు జిల్లాల్లో రాజకీయ ప్రముఖులు ఉత్సాహంగా పాల్గొని యోగాసనాలు వేశారు.యోగా అనేది మన జీవన ప్రక్రియలో అంతర్భాగమని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు వద్ద అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. యువకులు, ప్రజాప్రతినిధులు, ఔత్సాహితులతో కలిసి పొన్నం ఆసనాలు వేశారు. ప్రజలందరికీ యోగపై ప్రేరణ కలిగేలా హుస్నాబాద్?లో 12 సూర్య నమస్కారాలతో విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. అందరూ యోగాను జీవితంలో తప్పనిసరిగా భాగంగా చేసుకొని ఆరోగ్య హుస్నాబాద్, ఆరోగ్య తెలంగాణ, ఆరోగ్య భారత్ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పొన్నం పిలుపునిచ్చారు.

**యోగా విలువైన సంపద**

యోగా సాధన చేయడం ద్వారా శారీరక, మానసిక ఒత్తిడి నుంచి విముక్తి కలుగుతుందని, అంతేకాకుండా ఇదొక గొప్ప ఔషధం అని రాష్ట్ర బీజేపీ అధ??యక్షుడు రాంచందర్ రావు పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద బీజేపీ ఆధ్వర్యంలో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రతి ఒక్కరూ యోగాను జీవితంలో భాగం చేసుకోవాలని ఆయన సూచించారు. నిత్యం యోగా చేయడం ద్వారా అనారోగ్య సమస్యలు తొలుగుతాయన్నారు. యోగా అనేది భారతదేశం ప్రపంచానికి అందించిన అత్యంత విలువైన సంపద అని రాంచందర్ రావు కొనియాడారు. మన దేశ గొప్పదనాన్ని, ప్రాచీన సంస్కృతిని విశ్వవ్యాప్తం చేయడంలో యోగా కీలక పాత్ర పోషించిందని రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్ తెలిపారు. ప్రాచీన సంస్కృతిలో భాగమైన యోగా మన పూర్వీకుల నుంచి వస్తున్న సాంప్రదాయమని వివరించారు.మహబూబ్‌నగర్‌లోని పిల్లలమర్రి వద్ద యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ ఎంపీ డీకే అరుణ, ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. యోగా దినోత్సవం సందర్భంగా విద్యార్థులు వద్ద

మిగతా 4లో..




## ఇంజినీరింగ్ ఫీజుల్లో గందరగోళం

- ఆందోళనలో విద్యార్థులు, తల్లిదండ్రులు

**టి మీడియా, జూన్ 21 ,హైదరాబాద్ బ్యూరో :**

రాష్ట్రంలోని ఇంజినీరింగ్ కళాశాలల్లో ఫీజుల వ్యవహారం ఇంకా ఓ కొలిక్కి రాలేదు. ఏ కాలేజీ ఎంత ఫీజు వసూలు చేస్తుందో తెలియక విద్యార్థులు, తల్లిదండ్రులు సతమతమవుతున్నారు. విషయంపై సరైన క్లారిటీ లేక గందరగోళ పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. ఏ కళాశాల ఎప్పుడు హైకోర్టుకు వెళుతుందో, ఎప్పుడు ఏ తీర్పు వస్తుందోనని తెలియక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యాశాఖ సైతం ఇంజినీరింగ్ కౌన్సెలింగ్?లో షరతులు వర్తిస్తాయని నిబంధన విధిస్తుండటం ఫీజులపై అయోమయానికి తెర లేపింది.

**ప్రతి మూడేళ్లకొకసారి ఫీజుల సమీక్ష**

రాష్ట్రంలో ప్రతి మూడేళ్లకు ఒకసారి ఫీజులను తెలంగాణ ప్రవేశాలు, రుసుముల నియంత్రణ కమిటీ(టీఏఎఫ్?ఆర్?సీ) సమీక్షిస్తుంది. దీని ప్రకారం 2025-26 నుంచి 2027-28 విద్యా సంవత్సరం వరకు కొత్త ఫీజులను గత సంవత్సరం ఖరారు చేశారు. అప్పుడు మొదటగా పలు కాలేజీల ఫీజులను ఈ కమిటీ పెంచింది. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేయడంతో విద్యాశాఖ ఉన్నతాధికారులు ఫీజులు



ఖరారు చేయడానికి కొత్త కొలమానాలను రూపొందించారు. దీని ప్రకారం 160 కళాశాలలకు కొత్త ఫీజులను ఖరారు చేసింది.

**తొలుత నిర్ణయించిన ఫీజులనే అమలు**

19 కళాశాలలకు పాత ఫీజు కంటే తగ్గగా 70 కాలేజీలకు అప్పటి వరకున్న ఫీజును నిర్ణయించారు. టీఏఎఫ్?ఆర్?సీ నిర్ణయించిన ఫీజులు తమకు సమ్మతం కాదని 11 కళాశాలలు హైకోర్టును

మిగతా 4లో..



# కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంలు

- గుడుంబా స్వాధీనం, బెల్లం పానకం ధ్వంసం..

**టిమీడియా , జూన్21,కురవి:**

మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ ఆదేశాల మేరకు పోలీస్ శాఖ ప్రజల భద్రత, సంక్షేమం మరియు గ్రామీణ ప్రాంతాల్లో చట్టవ్యతిరేక కార్యకలాపాల నిర్మూలన లక్ష్యంగా నిర్వహిస్తున్న కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంలలో భాగంగా జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు, అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. గార్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని బుద్ధారం గ్రామంలో గార్ల, బయ్యారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రవీందర్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందితో కలిసి కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా అక్రమంగా నిల్వ ఉంచిన 20 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకుని, సుమారు 200 లీటర్ల బెల్లం పానకాన్ని గుర్తించి అక్కడికక్కడే ధ్వంసం చేశారు. అదేవిధంగా సరైన పత్రాలు, నంబర్ ప్లేట్లు లేని 60 వాహనాలను గుర్తించి తగిన చర్యలు చేపట్టారు. అనంతరం గ్రామస్తులకు సైబర్ నేరాల నివారణ, ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తత, గంజా వల్ల కలిగే అనర్థాలు, గంజా రహిత సమాజ నిర్మాణంలో ప్రజల భాగస్వామ్యం, అలాగే గ్రామ భద్రతలో సీసీ కెమెరాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. మరిపెడ పోలీస్ స్టేషన్ పరిధిలోని గుండేపూడి గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించి నకిలీ విత్తనాల విక్రయాలు, వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించారు. మరిపెడ సీఐ పవన్ ఆధ్వర్యంలో నిర్వహించిన తనిఖీల్లో ఆరుగురు వ్యక్తుల వద్ద నుండి మొత్తం 12 కిలోల నకిలీ విత్తనాలను స్వాధీనం చేసుకొని తదుపరి చర్యలు ప్రారంభించారు.



ప్రజల సహకారంతో ప్రజల ఆరోగ్యం, రైతుల ప్రయోజనాలు మరియు గ్రామాల భద్రతకు భంగం కలిగించే అక్రమ కార్యకలాపాలపై జిల్లా పోలీస్ శాఖ నిరంతరం ప్రత్యేక చర్యలు కొనసాగిస్తోందని, ఇలాంటి కార్యక్రమాల్లో ప్రజలు చురుకుగా భాగస్వాములై పోలీసులకు సహకరించాలని అధికారులు కోరారు. నకిలీ విత్తనాలు, గంజా, గుడుంబా లేదా ఇతర చట్టవ్యతిరేక కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.



## జర్నలిస్ట్ లను తెలంగాణ ఉద్యమకారులుగా గుర్తించాలి

టిమీడియా జూన్21,కురవి: తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో కీలకపాత్ర పోషించిన జర్నలిస్ట్ లను తెలంగాణ ఉద్యమకారులుగా గుర్తించాలని కోరుతూ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం కుటియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్, జిల్లా ప్రధానకార్యదర్శి గాడిపల్లి శ్రీహరి ల ఆధ్వర్యంలో ప్రొఫెసర్ కోదండరాం ను కలిసిన జర్నలిస్ట్ ప్రతినిధులు. వినతి పత్రం అందజేశారు. జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్జిల్లాప్రధానకార్యదర్శి గాడిపల్లి శ్రీహరికోరారు. టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ.. కార్యక్రమంలో జర్నలిస్ట్ లు పర్కాల రవీందర్ రెడ్డి, బాబురావు, పల్లె శ్రీనివాస్ గౌడ్, ప్రభాకర్, కుమార్, మహేష్, యాకాంబ్రం తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవం

- ప్రపంచానికి అందించిన అమూల్య సంపద: సీతక్క

**టీ మీడియా, జూన్ 21, ములుగు బ్యూరో:**




ములుగు పట్టణంలోని జెడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాల ప్రాంగణంలో ఆదివారం ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం--2026 కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. "ఆరోగ్యవంతమైన వృద్ధాప్యం కోసం యోగ" అనే థీమ్‌తో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్‌లు స్వయంగా యోగా ఆసనాలు చేస్తూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, యోగ అనేది కేవలం వ్యాయామం మాత్రమే కాదని, శారీరక ఆరోగ్యం, మానసిక ప్రశాంతత, క్రమశిక్షణతో కూడిన జీవన విధానమని అన్నారు. ప్రతి ఒక్కరూ యోగాను దైనందిన జీవితంలో భాగంగా చేసుకుని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రపంచానికి భారతదేశం అందించిన గొప్ప సంపద యోగ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్‌వో వికాస్ మీనా, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, డీఈఓ సిద్ధార్థ్ రెడ్డి, నోడల్ అధికారి డాక్టర్ సంధ్య, డీఎస్పీ రవీందర్, ప్రజాప్రతినిధులు, జిల్లా స్థాయి అధికారులు, మండల అధికారులు, వైద్య సిబ్బంది, విద్యార్థులు, యువత, మహిళలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, యోగా సాధకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యోగా దినోత్సవం ల్లో ఎమ్మెల్యే , జిల్లా కలెక్టర్

**టి మీడియా, జూన్ 21 ,మహబూబాబాద్ :**



గిరిజన భవన్ యందు ఆయుష్ డిపార్ట్మెంట్ మహబూబాబాద్ శాఖ వారి ఆధ్వర్యంలో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్, ప్రజలందరికీ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ యోగ ద్వారా ప్రజలందరూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలియజేశారు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, మున్సిపల్ చైర్పర్సన్ గుగులోతు జ్యోతి, జిల్లా అధికారులు,పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో కలిసి పట్టణంలోని గిరిజన భవన్లో ఆయుష్ డిపార్ట్మెంట్ నోడల్ అధికారి డాక్టర్ కిరణ్ కుమార్, సంబంధిత శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన యోగ వేడుకల్లో మహబూబాబాద్ శాసనసభ్యులు యోగ వేడుకల్లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం "భారతదేశం ప్రపంచానికి అందించిన అద్భుతమైన కానుక యోగా. నిరంతర ఒత్తిడి, పరుగుల జీవితంలో శారీరక దృఢత్వానికి, మానసిక ప్రశాంతతకు యోగా ఒక దివ్యౌషధంలా పనిచేస్తుంది" అని పేర్కొన్నారు.

**యువతపై ప్రత్యేక దృష్టి** యువత శారీరక, మానసిక వికాసానికి యోగా ఎంతగానో తోడ్పడుతుందని, విద్యార్థులు ఏకాగ్రతను పెంచుకోవడానికి ఇది ఒక చక్కని మార్గమని ఆయన అభిప్రాయపడ్డారు.

మహబూబాబాద్ నియోజకవర్గం, జిల్లాలోని ప్రజలందరూ యోగాను కేవలం ఒక్క రోజుకే పరిమితం చేయకుండా, నిత్య జీవితంలో ఒక భాగంగా మార్చుకుని సంపూర్ణ ఆరోగ్యంతో వర్ధిల్లాలని డాక్టర్ భూక్య మురళి నాయక్ ఆకాంక్షించారు. చక్కని ఏర్పాట్లతో యోగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆయుష్ శాఖ, నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు ఉమా మురళి నాయక్, స్థానిక ప్రజా ప్రతినిధులు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రథోడ్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి దేశీ రామ్ నాయక్, జిల్లా క్రీడల అధికారిని జ్యోతి, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్,జిల్లా అధికారులతో పాటు స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ దిలీప్, కళాశాలల విద్యార్థిని విద్యార్థులు పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు స్థానిక సేవా సంస్థలు, నోడల్ అధికారి డాక్టర్ పి కిరణ్ కుమార్, రవికుమార్, కన్వీనర్ శ్రవణ్ కుమార్, స్థానిక తహసిల్దార్ రాజేశ్వర్, మున్సిపల్ కమిషనర్ వినోద్ కుమార్,వైద్యులు వసుంధర దేవి, సూర్యం ,పూజిత, యోగశిక్షకులు స్పందన, కమల్ సుందర్, రామకృష్ణ, వడ్డెబోయిన శ్రీనివాస్,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

- యు టి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్

**టిమీడియా , జున్21,కురవి :**




రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పిఆర్సి ప్రకటించకపోతే, పెండింగ్ డి.ఎ లు విడుదల చేయకపోతే, పెండింగ్ బకాయిలు చెల్లించకపోతే పోరాటమే శరణ్యమని, జూన్ చివరి నాటికి పి ఆర్ సి రిపోర్ట్ ప్రకటించకపోతే రాష్ట్ర ప్రభుత్వంపై సమరం కొనసాగిస్తామని, ఉపాధ్యాయులంతా పోరాటాల్లోకి రావాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదిమూలం వెంకట్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని గర్ల్స్ హైస్కూల్ లో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు ఎ మురళీకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ వెంకట్ మాట్లాడుతూ ప్రతి ఊరు, ప్రతి తండా, గూడెం లలో స్కూల్ ఉండడం నా ధ్యేయం, మూతపడిన పాఠశాలలను తెరిపిస్తాను అని ముఖ్యమంత్రిగా ప్రకటించిన విషయాన్ని మరిచి, స్కూల్స్ సంఖ్యను కుదిస్తామని రేవంత్ రెడ్డి అనడం సమంజసం కాదని చర్యలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే పెండింగ్ బకాయిలు, డి ఏ లను విడుదల చేయాలని, వేతన సవరణ కమిషన్ రిపోర్టు ప్రకటించి, మంచి ఫిట్మెంట్ తో వేతన సవరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి సామ మల్లారెడ్డి మాట్లాడుతూ ట్రైబల్ వెల్ఫేర్ ఉపాధ్యాయులకు పదోన్నతులు కలిపించాలని, పండిట్, పి ఇ టి పోస్టులను అప్ గ్రేడ్ చేయాలనీ, సర్వీస్ టీచర్స్ కి సబ్జెక్టుల వారీగా ప్రత్యేక టెట్ ని నిర్వహించి, అర్హత మార్కులను కుదించాలని డిమాండ్ చేశారు. ఆగస్టు నెలలో బదిలీలు, పదోన్నతులు నిర్వహించాలని, హెల్త్ కార్డుల మార్గదర్శకాలు, ప్రభుత్వ ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్, జిల్లా ఉపాధ్యక్షులు నామ వెంకటేశ్వర్లు, ఎన్ స్వప్న, జిల్లా కోశాధికారి కె నాగమల్లయ్య, జిల్లా కార్యదర్శులు జి భద్రు నాయక్, డి హుస్సేన్, పి మంజుల మండలాల నాయకులు ఎం కుమార్, కె రాజశేఖర్, ఎం ప్రవీణ్ కుమార్, బాలు నాయక్, రహమాన్, వంశీ, కళ్యాణ్, రమేష్, వెంకన్న, ఫిరోజ్, భద్రు నాయక్, కృష్ణయ్య, అష్మత్ పాషా, రవి, తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రిక్ బస్సులో మంటలు..

- డ్రైవర్ అప్రమత్తతో 40 మంది సేఫ్

**టి మీడియా, జూన్ 21 ,తిమ్మాపూర్ :**



కరీంనగర్ నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న ఎలక్ట్రిక్ బస్సు అగ్నిప్రమాదానికి గురైంది. షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగడంతో బస్సు దగ్ధమైంది. అయితే డ్రైవర్ అప్రమత్తతో ప్రయాణికులను దించేయడంతో పెను ప్రమాదం తప్పింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కరీంనగర్ డిపోనకు చెందిన ఎలక్ట్రిక్ బస్సు ఆదివారం ఉదయం 8 గంటలకు కరీంనగర్ నుంచి హైదరాబాద్‌కు 40 మంది ప్రయాణికులతో బయల్దేరింది. బస్సు అలుగునూరు దాటిన తర్వాత కాకతీయ కాలువ సమీపంలోకి రాగానే షార్ట్‌సర్క్యూట్ జరిగి మంటలు చెలరేగాయి. ఇది గమనించి డ్రైవర్ ప్రశాంత్ అప్రమత్తమై బస్సును పక్కకు ఆపేశాడు. బస్సు డోర్‌తో పాటు ఎమర్జెన్సీ గేట్లను ఓపెన్ చేసి ప్రయాణికులను వెంటనే బస్సులో నుంచి బయటకు పంపించేశారు. ప్రయాణికులను సురక్షితంగా కిందకు దింపిన తర్వాత బస్సులోని అగ్నిమాపక పరికరాలను ఉపయోగించి మంటలను ఆర్పేందుకు ప్రయ్నతించారు. కానీ అప్పటికే మంటలు ఉవ్వెత్తున ఎగిసిపడటంతో అదుపులోకి రాలేదు. దీంతో ఐదు నిమిషాల్లో బస్సు మొత్తానికి మంటలు వ్యాపించాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని మంటలను ఆర్పివేసేందుకు ప్రయత్నిస్తున్నారు. అయితే ఈ ప్రమాదంలో ఎవరికీ ఏం జరకగకపోవడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

## కల్వర్టును ఢీకొట్టిన మినీ వ్యాన్

**టి మీడియా, జూన్ 21 , ఏన్కూరు:**



ఏన్కూరు మండలం రాజలింగాల --తిమ్మరావుపేట ప్రధాన రహదారిపై ఆదివారం మధ్యాహ్నం ఒక మినీ వ్యాన్ అదుపుతప్పి కల్వర్టును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ప్రయాణికులు స్వల్ప గాయాలతో ప్రాణాపాయం నుండి బయటపడ్డారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సారపాకకు చెందిన కొందరు వ్యక్తులు ఖమ్మం నుంచి మినీ వ్యాన్‌లో తిరుగుప్రయాణమయ్యారు. ఈ క్రమంలో రాజలింగాల మూల మలుపు వద్దకు రాగానే వాహనం అదుపు తప్పి రహదారి పక్కనే ఉన్న కల్వర్టును బలంగా ఢీకొట్టింది.

**ఎయిర్ బ్యాగులే ప్రాణదాతలు**

ప్రమాదం జరిగిన వెంటనే వాహనంలోని ఎయిర్ బెలూన్స్ సకాలంలో తెరుచుకోవడంతో ఒక చిన్నారితో పాటు ఇద్దరు వ్యక్తులు స్వల్ప గాయాలతో సురక్షితంగా బయటపడ్డారు. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఈ రాజలింగాల మూల మలుపు అత్యంత ప్రమాదకరంగా మారిందని, గతంలోనూ ఇక్కడ అనేక రోడ్డు ప్రమాదాలు జరిగాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇన్ని ప్రమాదాలు జరుగుతున్నా సంబంధిత అధికారులు ఇప్పటివరకు ఎలాంటి నివారణ చర్యలు తీసుకోలేదని వారు మండిపడుతున్నారు. ఇకనైనా ప్రమాదాలు జరగకుండా చూడాలని రాజలింగాల, తిమ్మరావుపేట గ్రామాల ప్రజలు అధికారులను కోరుతున్నారు. ప్రమాదకర మలుపును సూచించే హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి,వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు స్పీడ్ బ్రేకర్లు వేయాలి,రాత్రి వేళల్లో దారి స్పష్టంగా కనిపించేలా రిఫ్లెక్టర్లు, రోడ్డు మార్కింగ్‌లు ఏర్పాటు చేయాలనీ గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన కౌన్సిలర్

**టీ మీడియా, జూన్ 21, వనపర్తి బ్యూరో :**




వనపర్తి జిల్లా కేంద్రంలోని 22 వ వార్డు భగత్ సింగ్ నగర్ లో నివాసం ఉండే అప్కారి వాహనం నడిపే శ్రీను కూతురు మరణించడం జరిగింది. వారి కుటుంబ సభ్యులను అదివారం 22 వ వార్డు కౌన్సిలర్ ఏర్వ అరుణ మెకానిక్ శ్రీను పరామర్శించి, వారి కుటుంబానికి సానుభూతి తెలిపి ధైర్యాన్ని కల్పించారు. వారి కుటుంబానికి అండగా ఉంటానని తెలిపి కుటుంబ సభ్యులకు 5000/- రూపాయలు అర్థిక సహాయం అందజేశారు.

## నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు...

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**టి మీడియా, జూన్ 21 , ఖమ్మం:**



ఈ నెల 30 న రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించేందుకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జిల్లాకు విచ్చేస్తున్న నేపథ్యంలో నేడు (సోమవారం) నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలన, సమీక్ష కు ఉప ముఖ్యమంత్రి నేడు జిల్లా పర్యటన చేపడుతున్నారని, ఈ సందర్భంగా జిల్లా యంత్రాంగం మొత్తం ఏర్పాట్లలో నిమగ్నమై ఉండనున్నందున ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఈ ఒక్క రోజు మాత్రమే రద్దు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని, తమ సమస్యలు, వినతిపత్రాలను సమర్పించడానికి నేడు కలెక్టరెట్ కు రావద్దని, ఇట్టి విషయమై ప్రజలు సహకరించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నిర్మాత గొట్టిముక్కల పద్మారావు మృతి

**టి మీడియా, జూన్ 21, హైదరాబాద్ బ్యూరో:**



ప్రముఖ సినీ నిర్మాత, రాజకీయ నాయకుడు గొట్టిముక్కల పద్మారావు కన్నుమూశారు. హైదరాబాద్ కూకట్‌పల్లిలోని తన నివాసంలో ఆదివారం తెల్లవారుజామున తుది శ్వాస విడిచారు. ఆయన మృతిపట్ల పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు సంతాపం తెలుపుతున్నారు. గొట్టిముక్కల పద్మారావు 1954 నవంబర్ 8వ తేదీన జన్మించారు. చిన్నతనం నుంచి సినిమాలపై ఆసక్తితో ఆయన పద్మప్రియ ఆర్ట్స్ బ్యానర్ స్థాపించి పలు తెలుగు సినిమాలను నిర్మించారు. 1985లో సుమన్ హీరోగా 'కంచు కవచం' అనే సినిమాను నిర్మించారు. ఈ సినిమాలో పద్మారావు పోలీసు పాత్రలో కనిపించారు. 1986లో సీఎస్ రావు దర్శకత్వంలో వచ్చిన 'శ్రీ వేమన చరిత్ర' సినిమాకు సహ నిర్మాతగా వ్యవహరించారు. ఆ తర్వాత 1991లో రాజేంద్ర ప్రసాద్ హీరోగా వంశీ దర్శకత్వంలో 'ఏప్రిల్ 1న విడుదల' సినిమాను నిర్మించారు. ఈ సినిమా అప్పట్లో బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. 1996లో రాజేంద్రప్రసాద్ హీరోగా 'జోకర్' సినిమాను నిర్మించాడు. చివరగా 2006లో 'నీ నవ్వే చాలు' సినిమాకు సమర్పకులుగా వ్యవహరించారు. పద్మారావుకు ముగ్గురు కుమార్తెలు. వీరిలో పెద్ద కుమార్తె సుజనారావు 'గమనం' సినిమాకు దర్శకత్వం వహించడం విశేషం.

**రాజకీయ ప్రస్థానం**

సినిమాలతో పాటు రాజకీయాల్లోనూ పద్మారావు చురుకైన పాత్ర పోషించారు. యువకుడిగా ఉన్న సమయంలో 1970ల్లో తెలంగాణ తొలి ఉద్యమంలో పాల్గొని జైలుకు కూడా వెళ్లారు. మలి దశ ఉద్యమంలో ఆయన పాల్గొన్నారు. 1996లో టీడీపీ నుంచి తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కేసీఆర్ ఆహ్వానం మేరకు బీఆర్ఎస్‌లో చేరారు. 2014లో కూకట్‌పల్లి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. ఇక 2018లో కాంగ్రెస్‌లో చేరారు.

## బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కి ఘన సన్మానం

**టీ మీడియా, జూన్ 21, వనపర్తి బ్యూరో :**



వనపర్తి పట్టణంలోని జంగిడిపురం కాలనీ అభివృద్ధి, ప్రజా సేవలతో పాటు భారతీయ జనతా పార్టీ బలోపేతానికి విశేష కృషి చేస్తున్న వనపర్తి జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి నక్క మహేష్ ని జంగిడిపురం కాలనీ పెద్దలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షులు కురుమన్న , ప్రధాన కార్యదర్శి శ్రీ రఘునాథ్ రెడ్డి , వినోద్ జాగృతి కళాశాల యజమాని రిటైర్డ్ డి ఈ , శ్రీ రామ్ రెడ్డి రిటైర్డ్ హెచ్ఎం, శ్రీ మద్దిలేటి అర్ఐ, తిరుపతయ్య యాదవ్ అర్ఐ, భానుప్రకాష్ పాల్గొని నక్క మహేష్ ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలుపుతూ మునుముందు ప్రజా క్షేత్రంలో ఉన్నత పదవులు అలంకరించాలని కోరారు. ఈ సందర్భంగా కాలనీ ప్రతినిధులు మాట్లాడుతూ జంగిడిపురం కాలనీ అభివృద్ధికి మీరు చేస్తున్న కృషికి మా హృదయపూర్వక సన్మానం. ప్రజా సమస్యల పరిష్కారం, కాలనీ సంక్షేమం కోసం మీరు నిరంతరం చేస్తున్న సేవలు ఆదర్శ ప్రాయమైనవి అని పేర్కొన్నారు. ఈ సన్మానం జంగిడిపురం కాలనీ ప్రజలు నక్క మహేష్ సేవలకు అందించిన గుర్తింపుగా నిలిచిందని వారు తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజల సంక్షేమం కోసం ఇదే విధంగా సేవలు కొనసాగించాలని ఆకాంక్షించారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవం


**టీ మీడియా జూన్ 21 పెబ్బేరు:**



వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టనం లోని పి జె పి క్యాంపు గ్రౌండ్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో వివిధ యోగాసనాలతో ప్రారంభమై సూర్య నమస్కారాలతో ముగిసింది ఈ సందర్భంగా యోగా శిక్షకులు మాట్లాడుతూ యోగా అనేది శారీరక మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించే అత్యుత్తమ జీవన విధానమని తెలిపారు ప్రతిరోజూ కనీసం 30 నిమిషాల నుంచి గంటపాటు యోగా సాధన చేస్తే శరీరం దృఢంగా ఉండటంతో పాటు అనేక రోగాలకు దూరంగా ఉండవచ్చని పేర్కొన్నారు యోగాతో పాటు సమతుల ఆహారం ఆకుకూరలు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని సూచించారు. భారతదేశంలో పుట్టిన యోగా నేడు ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యానికి మార్గదర్శకంగా నిలుస్తోందని యోగా మన ఋషులు అందించిన అమూల్యమైన వరమని తెలిపారు చిన్నప్పటి నుంచే పిల్లలకు యోగా అలవాటు చేస్తే శారీరక దృఢత్వం ఏకాగ్రత ఆత్మవిశ్వాసం పెరుగుతాయని వివరించారు ప్రతి ఇంట్లో యోగా సాధన చేయడం ద్వారా కుటుంబ సభ్యులందరూ ఆరోగ్యవంతమైన జీవితం గడపగలరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గొడుగు శాంతన్న చిన్న రాములు ఎల్లస్వామి బాలవర్ధన్ నాగరాజు నాయక్ వెంకటేష్ చైతన్య సాయి రెడ్డి సంతోష్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# నైనిశా ఫౌండేషన్ వారి ఆర్థిక వితరణ

**టి మీడియా, జూన్ 21 , మణుగూరు :**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక నియోజకవర్గం మణుగూరు లోని విప్పల సింగారం గ్రామానికి చెందిన బోజోజి నరేష్ , వయసు.38 సం. గారికి (పాంక్రియాస్) వ్యాధి కారణంగా అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులతో ఉండగా ఈ విషయాన్ని నైనిశా ఫౌండేషన్ వారికి తెలియజేయడంతో వెంటనే స్పందించి నైనిశా ఫౌండేషన్ వారు వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా 3000 రూపాయలు అందజేయడం జరిగింది ఈ సందర్భంగా నైనిశా ఫౌండేషన్ వారు తెలియజేస్తూ భవిష్యత్తులో ఇలాంటి ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్న బీద కుటుంబాలకు నైనిశా ఫౌండేషన్ అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మట్టపల్లి సాగర్ యాదవ్, పోదిల వీరబాబు వీణ . గౌస్ పాషా, అడ్వకేట్ ఈర్ల రాము, , బానోతు రమేష్ ,. పాయం ప్రవీణ్ మిట్టపల్లి గోపి,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సిద్ధాంతకర్త' ప్రొఫెసర్ జయశంకర్


**టీ మీడియా, జూన్ 21, వనపర్తి బ్యూరో :**



తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ 15 వర్ధంతి సందర్బంగా అదివారం వారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన బీఆర్ఎస్ యువజన నాయకులు వజ్రాల రమేష్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల్లో 'ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను రగిలించిన చైతన్యస్ఫూర్తి ప్రొఫెసర్ జయశంకర్. 'నీళు నిధులు, నియామకాలు అనే ఈ నినాదాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి తెలంగాణ స్వరాష్ట్ర చైతన్యజ్వాలలను రగిలించిన ధిక్కారస్వరం ఆయన. తెలంగాణ కేవలం రాజకీయ సమస్య కాదు. సామాజిక, ఆర్థిక,సాంస్కృతిక సమస్య, అన్నింటికి మించి ఆత్మగౌరవ సమస్య'అని ఎలుగెత్తి నినదించిన పోరాట యోధుడు ఆయన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన పోరాట క్రమంలో అడుగడు గునా ఎన్నో అడ్డంకులు ఎదురైననూ ఆయన వాట న్నింటిని ప్రతిఘటించి ముందుకు సాగిపోయారు తప్ప ఆయన ఏనాడు వెనకడుగు వేయలేదు. 'మా వనరులపై మాకు అధికారం కావాలి. మా తెలంగాణ మాగ్గావాలి'అని ప్రొఫెసర్ జయశంకర్ తన జీవిత మంతా అవిశ్రాంతంగా ఉద్యమించారు అన్నారు. యువత వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు.

## పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ

**టి మీడియా, జూన్ 21 ,మహబూబాబాద్ :**



నీట్-యూజీ--2026 పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ ఆదివారం మహబూబాబాద్ పట్టణంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రం వద్ద భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరు, అభ్యర్థుల ప్రవేశ విధానం, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు, పరీక్ష కేంద్ర పరిసరాల్లో అమలు చేస్తున్న భద్రతా చర్యలను పరిశీలించి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. పరీక్షలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సజావుగా నిర్వహించేందుకు విధుల్లో ఉన్న పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అలాగే అభ్యర్థులు పరీక్షా నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ, నిర్ణీత సమయానికి ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.

## పిడుగుపాటుకు దుక్కిటెద్దు మృతి

**టి మీడియా, జూన్ 21 ,జనగామ జిల్లా:**

దేవరుప్పుల మండలం, కడవెండి గ్రామంలో శనివారం సాయంత్రం ఈదురుగాలులతో వర్షం కురిసింది. వర్షంతో పాటు పిడుగుపడగా మందాటి కొండల్ రెడ్డి అనే రైతుకు చెందిన దుక్కిటెద్దు మృతి చెందింది. సుమారు 1లక్ష రూపాయలు విలువ చేసే ఎద్దు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోవడంతో రైతు కన్నీరు మున్నీరయ్యాడు. వ్యవసాయం పనుల కోసం ముఖ్యంగా వర్షాకాలంలో పంట పొలాలు దున్నేందుకు ఇటీవలే ఎద్దును కొనుగోలు చేసినట్లు రైతు తెలిపాడు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతుకు ఆర్థిక సాయం అందించాలని గ్రామస్తులు కోరారు.

# ఇక రాష్ట్రవ్యాప్తంగా వెదురు వనాలు!

### పంట మార్పిడిలో భాగంగా ప్రభుత్వ నిర్ణయం

**టి మీడియా, జూన్ 21, హైదరాబాద్ బ్యూరో :**

ఈ ఏడాది ఎల్?నినో ప్రభావం ఎక్కువగా ఉంటుందని, దానివల్ల వర్షపాతం తక్కువగా ఉండే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు ముందుగానే హెచ్చరించారు. దానికి తగినట్టుగానే రాష్ట్రంలో ఇంకా వర్షాలు విస్తరించలేదు. అధిక ఉష్ణోగ్రతలు, వడగాలులు నమోదు అవుతున్నాయి. ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం పంటల మార్పిడిపై కీలక నిర్ణయం తీసుకుంది. దీంతో రైతులకు నష్టం రాకుండా ఉంటుందని భావిస్తోంది.

**30 జిల్లాల్లో 2,355 ఎకరాల్లో**


పంటల మార్పిడి కింద రాష్ట్రవ్యాప్తంగా రైతులందరూ వెదురు వనాల్ని పెంచాలని ప్రభుత్వం పిలుపునిచ్చింది. 2026–27 ఆర్థిక సంవత్సరానికి గానూ 30 జిల్లాల్లో 2,355 ఎకరాల్లో వెదురు చెట్ల పెంపకానికి అనుమతినిచ్చింది. రైతులకు 50 శాతం సబ్సిడీతో మొక్కలను పంపిణీ చేయాలని సూచించింది. హైదరాబాద్?, మహబూబాబాద్?, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో కొన్ని కారణాల వల్ల ఆ పంటను మినహాయించారు.

**మరిన్ని ఎకరాలకు సాయం**

అయితే ప్రభుత్వం సూచనల మేరకు ఉద్యానవన శాఖ కూరగాయలు, పండ్లు, పూలతోటలు, పామాయిల్?తో పాటు వెదురువనాల పెంపకానికి ప్రతిపాదనలు సమర్పించింది. వాటిని పరిశీలించిన ప్రభుత్వం మొదటగా వెదురు వనాల సాగుకు ఆమోదం తెలిపింది. ఈ మేరకు ఆదిలాబాద్? జిల్లాలో 800 ఎకరాలు, నారాయణపేటలో 200, జనగామ, గద్వాల, నాగర్?కర్నూల్? జిల్లాల్లో 150 ఎకరాల వరకు సబ్సిడి అందించనున్నారు. ఇక రంగారెడ్డిలో 100 ఎకరాలు, ఇతర జిల్లాల్లో అంతకంటే తక్కువ విస్తీర్ణంలో పెంపకానికి సబ్సిడీ ఇవ్వనున్నారు. డిమాండ్ వస్తే మరిన్ని ఎకరాలకు సాయం అందిస్తారు.

**అమలు చేసే విధానం ఇదే!**

ఎకరం పొలంలో వెదురు పెంపకానికి 160 మొక్కలు అవసరం పడతాయి. వీటికి రూ.48 వేల వరకు ఖర్చు అవుతుంది. ఒకవేళ పెంపకం చేయాలనుకుంటే ఉద్యాన శాఖ అధికారుల వద్ద పేరు నమోదు చేసుకోవాలి. ఆ తర్వాత మొక్కల్ని కొనుగోలు చేసుకోవాలి. మొక్కలను కొనే రైతులకు ప్రభుత్వం 50 శాతం సబ్సిడీ కింద రెండేళ్లలో రూ. 24 వేలు చెల్లిస్తుంది. మొదట మొక్కలు నాటే సమయంలో రూ. 15 వేలు ఇస్తారు. ఆ తర్వాత రెండో ఏడాదికి వాటి పెంపకాన్ని పరిశీలించి మరో రూ.9 వేలు అందిస్తారు. అయితే ఈ మొక్కలను నేరుగా పొలంలోనే గాక పొలం గట్లపై పెంచినా 50 శాతం సబ్సిడీని అందిస్తుంది.



**నాలుగేళ్లలో కాతకు**

ఈ వెదురు మొక్కలు నాలుగు సంవత్సరాల్లో 5 మీటర్లు పెరిగి కోతకు వస్తాయి. ఆ తర్వాత వాటిని రైతులు అమ్ముకోవచ్చు. ఎకరానికి 20–30 టన్నుల చొప్పున 15 ఏళ్ల పాటు పంట దిగుబడి వస్తుంది. ప్రస్తుతం వీటి ధర రూ. 5 వేల నుంచి రూ. 9 వేల వరకు ఉంది. ఈ విధంగా చూసుకుంటే రూ.లక్షకు పైగా ఆదాయం వస్తుందని అధికారులు పేర్కొన్నారు.

**విస్తృత వినియోగంలో వెదురు గుజ్జు**

రాష్ట్రంలో ప్రస్తుతం వెదురుగుజ్జును విస్తృతంగా వినియోగిస్తున్నారు. ఈ వెదురుగుజ్జును కాగితాలు, టిషఝ్యపేపర్లు, బల్లలు, కుర్చీలు, మంచాలు, చాపలు, స్టాండ్లు, తలుపులు, కిటికీలు, ఫ్రేములతో పాటు దుస్తులు, టవల్స్, కళాఖండాలకు ఉపయోగిస్తున్నారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా కుటీర, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల కింద వెదురు శుద్ధి, ఉత్పత్తి యూనిట్ల స్థాపించాలని చూస్తోంది. ఇలా చేయటం వల్ల రైతులకు, మహిళా సంఘాలకు లాభదాయకంగా ఉంటుందని అధికారులు భావిస్తున్నారు.



## మోదీ పాలనపై మేధావుల సమావేశం

- ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ ప్రభాకర్

**టీ మీడియా, జూన్ 21, వనపర్తి బ్యూరో :**

వనపర్తి జిల్లా కేంద్రంలోని లక్ష్మీ కృష్ణా గార్డెన్స్‌లో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 12 సంవత్సరాల విజయవంతమైన పాలన సందర్భంగా మేధావుల సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే ఎన్.వి.ఎస్. ప్రభాకర్ హాజరై సభను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ చరిత్రలో అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన, జాతీయ భద్రత, అంతర్జాతీయ ప్రతిష్ఠను పెంపొందించిన నాయకుడిగా ప్రధాని నరేంద్ర మోదీ నిలిచారని అన్నారుఅభివృద్ధి చెందిన భారతదేశం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ముందుకు సాగుతుండగా, దేశ ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా అధ్యక్షులు దుపల్లి నారాయణ,అధ్యక్షత వహించగా, కేతూరి బుద్దన్న, జానంపేట లక్ష్మణ్, మున్నూరు రవీందర్, సూర్యనారాయణ మూర్తి, కృష్ణ, గంధం నాగరాజు, మురళీధర్ రెడ్డి, అనంతప్ప, లోకనాథ్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, బి. శ్రీశైలం, ఆర్. వెంకటేశ్వర్ రెడ్డి, అనుజ్ఞా రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, పెద్దిరాజు, కుమారస్వామి,26 వార్డ్ కౌన్సిలర్ విజయ్ గజరాజుల తిరుమలేష్, కొమ్ము శీను, కవిత,సరోజ,నక్క మహేష్ అరవింద తదితరులు పాల్గొన్నారు.అలాగే మేధావులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ వర్గాల ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## 23న రైతులకు విత్తనాలు పంపిణీ



**టిమీడియా , జూన్21,కురవి:**

రైతులకు నాణ్యమైన విత్తనాలు, పప్పుధాన్యాల విత్తనాలు మరియు ఆధునిక ఎరువుల వినియోగంపై అవగాహన కల్పించుటకు విత్తన మేళా ఈ నెల 23, మంగళవారం నుండి కురవి రైతు వేదికలో నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి నరసింహారావు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఈ విత్తన మేళాలో ప్రభుత్వం బోనస్ అమలు చేసేవివరి రకాల విత్తనాలు బిపిటి 5204, హెచ్ యమ్ టి సోనా, జై శ్రీరామ్, కె యన్ యమ్ 1638, ఆర్ యన్ ఆర్ 15048, డబ్ల్యు జి యల్44,కెయన్యమ్7715అందుబాటులోఉన్నాయని,అదేవిధంగా వివిధ పప్పుధాన్యాల , అప్పరాలు,కురయగాలు విత్తనాలు, నానో యూరియా, నానో డీఏపీ తదితర వ్యవసాయ ఉత్పత్తులు కూడా రైతులకు అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు.ప్రజా ప్రతినిధులు మరియు వ్యవసాయ శాఖ అధికారుల సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించబడును. కావున రైతు సోదరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## జర్నలిస్ట్ లను తెలంగాణ ఉద్యమకారులుగా గుర్తించాలి

**టిమీడియా జూన్21,కురవి:**



తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో కీలకపాత్ర పోషించిన జర్నలిస్ట్ లను తెలంగాణ ఉద్యమకారులుగా గుర్తించాలని కోరుతూ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం కు టి య ు డ బ్ల్యు జే ( ఐ జే య ు ) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్, జిల్లా ప్రధానకార్యదర్శి గాడిపల్లి శ్రీహరి ల ఆధ్వర్యంలో ప్రొఫెసర్ కోదండరాం ను కలిసిన జర్నలిస్ట్ ప్రతినిధులు. వినతి పత్రం అందజేశారు.జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్జిల్లాప్రధానకార్యదర్శి గాడిపల్లి శ్రీహరికోరారు. టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ.. కార్యక్రమంలో జర్నలిస్ట్ లు పర్కాల రవీందర్ రెడ్డి, బాబురావు, పల్లె శ్రీనివాస్ గౌడ్, ప్రభాకర్, కుమార్, మహేష్, యాకాంబ్రం తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవం..

**టీ.మీడియా,జూన్21,చింతూరు:**



ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. రత్న మాణిక్యం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్ చార్జ్ ప్రిన్సిపల్ జి.వెంకట్రావు, జూనియర్ కళాశాల అధ్యాపకులు పి. చంద్రశేఖర్, పి.రాము ముఖ్య అతిథులుగా విచ్చేసి విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ ఆరోగ్యం కోసం మనం వెలకట్టలేని ఔషధం యోగా అని, మనిషి దైనందిన జీవితంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి కొంత సమయాన్ని వెచ్చించలేకపోవడం దురదృష్టకరమన్నారు. ప్రతిరోజు యోగాసనాలు చేయడం ద్వారా ఆరోగ్యంగాను,ఉల్లాసంగాను ఉత్సాహంగాను ఉంటామని ఇప్పటినుంచైనా విద్యార్థులందరూ ప్రతిరోజు 30 నిమిషాలు యోగా చేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలియజేశారు. అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సహంగా పాల్గొని యోగాసనాలు వేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ మల్లిశేఖర్, యోగ ట్రైనర్ ఆర్.మౌనిక, డా. వై.పద్మ, డా.కె.శకుంతల, జి.హారతి, ఎస్. అప్పనమ్మ, కె.శైలజ, బి. శ్రీనివాసరావు,ఎన్. ఆనంద్, కె.లక్ష్మీ ప్రసన్న, ఆర్.కిరణ్మయి, వి.శీనయ్య, ఎన్. కన్నయ్య, పి.రంగమ్మ, మంగయ్య, అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవం



**టీ.మీడియా,జూన్21,చింతూరు:**

యోగాతో ఆనందం ఆరోగ్యం లభిస్తుందని చింతూరు మండల తెలుగుదేశం అధ్యక్షులు ఎండి జమాల్ ఖాన్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం, ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీషాదేవి సూచనల మేరకు 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని చింతూరు లోని ట్రైబల్ గర్ల్స్ హై స్కూల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చింతూరు ఎంపీడీవో శ్రీనివాస్ దొర ,విద్యార్థులు, జమాల్ ఖాన్ యోగా సాధనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,పసుపులేటి సల్మాన్ రాజు,టీడీపీ సీనియర్ నాయకులు పొదిలి రామారావు పాల్గొన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం - ముగ్గురు మృతి

**టీ.మీడియా,జూన్21, ములకలపల్లి :**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం పూసుగూడెం, మాదారం అటవీ ప్రాంతంలో ఈరోజు మధ్యాహ్నం కారు అదుపు తప్పి చెట్టును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఒకే కుటుంబానికి చెందిన (భార్యాభర్తలు,కొడుకు) ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు.తల్లికి తీవ్ర గాయాలు కావడంతో 108 వాహనంలో పాల్వంచ ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.మృతి చెందిన వారు ఒకే కుటుంబానికి చెందిన భార్యాభర్తలు సాయి ప్రకాష్, సంధ్య, వారి కొడుకు మోక్షిత్ (ఐదుసంవత్సరాలు)..తల్లిజ్యోతి తీవ్రగాయాలయ్యాయి.పోలీసుల కథనం ప్రకారం... మృతులంతా భద్రాచలం పట్టణానికి చెందిన వారు.. వీరంతా ములకలపల్లిలోని బంధువుల ఇంటికి వెళ్లి, తిరిగి భద్రాచలం వస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్టు తెలుస్తోంది. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం పాల్వంచ ప్రభుత్వాసుపత్రికి తరలిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## షార్ట్ సర్క్యూట్ తో కోళ్ల వ్యాన్ దగ్ధం ..

**టీ.మీడియా,జూన్21,చింతూరు:**



షార్ట్ సర్క్యూట్ తో కోళ్లను తరలించే బొలెరో వ్యాన్ ఆదివారం ఏడుగురాళ్లపల్లి కాటుక పల్లి గ్రామాల మధ్య దగ్ధమైంది. చింతూరుకు చెందిన ఒక వ్యాపారి బాయిలర్ కోళ్ల కొనుగోలు చేయడానికి బొలెరో వ్యాన్ ను భద్రాచలం వైపు పంపుతుండగా ఏడుగురాళ్లపల్లి దాటిన అనంతరం సెల్ఫ్ మోటర్ లో షార్ట్ సర్క్యూట్ వల్ల బొలెరో వాహనం మొత్తం దగ్ధమైంది. స్థానికులు బకెట్లతో నీళ్లు తీసుకువచ్చి మంటలను ఆర్పి వేశారు. ఈ సంఘటనపై చింతూరు ఎస్సై సంతోష్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు సాగిస్తున్నారు.

## కుక్కల క్షవరానికి రూ.5 కోట్ల స్థలం కేటాయింపు

- అధికారుల తీరుపై విమర్శల వెల్లువ

**టి మీడియా, జూన్ 21, హైదరాబాద్ బ్యూరో:**

సాధారణంగా ఏదైనా సంస్థకు సర్కారు భూమిని కేటాయించాలంటే ఆ ఆర్గనైజేషన్ సమాజసేవ చేస్తున్నదై ఉండాలి. లేదా ఏదైనా ప్రయోగాత్మక ప్రాజెక్టును చేపడుతుండాలి. గ్రేటర్? హైదరాబాద్? మున్సిపల్ కార్పొరేషన్ మాత్రం కేబీఆర్ పార్కు గేటు నంబర్ 5 వద్ద ఖరీదైన స్థలాన్ని కుక్కలకు క్షవరం చేసే పెట్? ఫోక్ అనే సంస్థకు కేటాయించింది. అది కూడా నామమాత్రపు రెంట్?కు. పార్కు ఎదురుగా ఉన్నటువంటి ప్రైవేటు భవనాలు చదరపు అడుగుకు రూ.200 నెలవారీ అద్దెను వసూలు చేస్తుండగా, బల్దియా మాత్రం 900 చదరపు అడుగుల స్థలాన్ని నెలకు రూ.15000 అద్దె చొప్పున ఏడాది కాలానికి కేటాయించింది.

**వేలం నిర్వహిస్తే అద్దె ఎక్కువవుతుందని**

కేబీఆర్ పార్కు నడకదారి పొడవునా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్? ఇప్పటికే దుకాణాలను ఏర్పాటు చేసింది. వేలంలో ముందుకొచ్చినవారికి ఆయా దుకాణాలను లీజ్? పద్ధతిలో ఇచ్చింది.



అయితే, వేలం నిర్వహిస్తే ఎక్కువ అద్దె అవుతుందన్న ఉద్దేశంతో పెట్‌ఫోక్ అనే సంస్థకు మేలు చేసేందుకు అధికారులు అడ్డదారి తొక్కారు. స్పెషల్ ఆఫీసర్ జయేశ్‌రంజన్ అధ్యక్షతన ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో జరిగిన స్థాయీ సంఘం సమావేశంలో కమిషనర్ ఆర్వీ కర్ణన్ భూ కేటాయింపు తీర్మానాన్ని ప్రవేశపెట్టి ఆమోదింపజేసుకున్నారు. దీనిపై కమిషనర్‌ను వివరణ కోరగా తీర్మానానికి స్థాయీ సంఘం అనుమతి ఉందని పేర్కొన్నారు. టెండరు నోటిఫికేషన్ ఇచ్చి బహిరంగ వేలం ద్వారా కేటాయించాలనే నిబంధనను ఎందుకు పాటించలేదని అడగ్గా ఆయన సమాధానం దాటవేశారు. పెంపుడు కుక్కలకు క్షవరం, మసాజ్ సేవలందించే సంస్థకు కాలిబాట పక్కన రూ.5 కోట్ల విలువైన స్థలాన్ని కేవలం నామమాత్రపు అద్దెకు కేటాయించారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఆ కేంద్రానికి వచ్చే కుక్కలతో దారి మొత్తం నిండిపోతుందని వాకర్లు తీవ్ర ఆందోళనను వ్యక్తం చేస్తున్నారు.

**పారదర్శకత ఏదీ?**


జీహెచ్ఎంసీ పాలకమండలి గడువు ఫిబ్రవరి 11వ తేదీన పూర్తయింది. అప్పటివరకు మేయర్, కార్పొరేటర్ల అధ్యక్షతన వారానికోసారి స్థాయీ సంఘం మీటింగ్ జరిగేది. అభివృద్ధి పనులు, ఇతరత్రా ముఖ్యమైన ప్రతిపాదనలను చర్చించి ఆమోదించేవారు. ఆయా తీర్మానాలను బహిరంగంగా వెల్లడించేవారు. పాలకమండలి పదవీకాలం ముగిశాక అధికారులే సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. పాలకమండలి పదవీకాలం పూర్తవ్వడంతో స్పెషల్ ఆఫీసర్ పాలనలో జరిగిన స్థాయీ సంఘం సమావేశం తీర్మానాలను 3 కార్పొరేషన్లు గుట్టుగా ఉంచుతున్నాయి. కేబీఆర్ పార్కు వద్ద జరిగిన భూకేటాయింపు అలాంటి తీర్మానంలో భాగమేనని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. భూకేటాయింపులు, పలు అభివృద్ధి పనుల విషయంలో అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలొస్తున్నాయి.

## శ్రీశైలంలో కాటేజీల వివాదం

- దాతృత్వం 'ముసుగులో'-దాతల 'గోల్‌మాల్'

**టి మీడియా, జూన్ 21 , శ్రీశైలం :**

పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీశైలంలో దాతృత్వం ముసుగులో జరుగుతున్న గోల్‌మాల్ ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశమైంది. 'స్వామివారికి సేవ చేస్తాం, భక్తుల కోసం కాటేజీలు కట్టిస్తామంటూ' దేవదాయ శాఖ నుంచి స్థలాలు పొందిన కొందరు బడా బాబులు ఆ తర్వాత వాటిని తమ సొంత జాగీరులా మార్చేసుకుంటున్నారు. వైఎస్సార్సీపీ హయాంలో సాఫ్ట్‌వేర్ పేరుతో ఒక సంస్థ చేసిన మాయాజాలంతో పాటు కొందరు రాజకీయ నేతలు, కాంట్రాక్టర్ల అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి.శ్రీశైలంలో కాటేజీలను నిర్మించి దేవస్థానానికి అప్పగిస్తామని స్థలాలు తీసుకుంటున్న దాతలు వాటిని తమ ఆధీనంలోనే ఉంచుకోవడం వివాదాస్పదంగా మారుతోంది. దర్శి వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి తండ్రి సుబ్బారెడ్డి వివాదం వెలుగులోకి రావడంతో హడావుడిగా వారి ప్రతినిధి దేవస్థానానికి కాటేజీని అప్పగించారు. తాజాగా గత ప్రభుత్వంలో జరిగిన మరో వివాదం వెలుగుచూసింది. '9 అండ్ 9' అనే సంస్థ వైఎస్సార్సీపీ హయాంలో ఆలయానికి



సాఫ్ట్‌వేర్‌ను అందిస్తామని దాని నిర్వహణ బాధ్యతలనూ తామే ఉచితంగా చూసుకుంటామని ముందుకొచ్చింది. దీంతో దేవస్థానం అధికారులు ఆ సంస్థకు ఒక కాటేజీని కేటాయించారు.

**విద్యుత్తు సరఫరాను నిలిపివేసిన అధికారులు**

సాధారణంగా ఏడాదికి 30 రోజుల పాటు దాతలకు ఆ కాటేజీని ఇవ్వాలి. కానీ 9 అండ్ 9 సంస్థ కార్యాలయం ఉండడంతో కాటేజీని దాతకు ఇవ్వలేని దుస్థితి ఏర్పడింది. దాతల ఒత్తిడితో ఆ సంస్థను ఖాళీ చేయాలని ఆదేశించారు. అయినా ఆ సంస్థ ఖాళీ చేయకపోవడంతో దానికి దేవస్థానం అధికారులు విద్యుత్?ను సరఫరాను నిలిపివేశారు. రోజుకు రూ.6 వేల అద్దె వచ్చే కాటేజీని ఆ సంస్థకు కేటాయించడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**నెల్లూరు జిల్లాకు చెందిన గుత్తేదారు**

నెల్లూరు జిల్లాకు చెందిన ఓ బడా గుత్తేదారు మల్లికార్జునస్వామికి పరమ భక్తుడు. దాదాపు రూ.10 కోట్లు విలువ చేసే బంగారు వస్తువులను స్వామివారికి సమర్పించారు. అంతేకాకుండా ఆయన శ్రీశైలంలో ఒక అధునాతన కాటేజీని కూడా నిర్మించారు. ఆ కాటేజీపైన ఒక అంతస్తును కూడా నిర్మించుకుని దాన్ని అతిథిగృహంలా ఉపయోగించుకుంటున్నట్లు తేలింది. ఆ గుత్తేదారు మిత్రుడైన ట్రస్టుబోర్డు సభ్యుడు కూడా దాన్ని ఉపయోగిస్తున్నట్లు సమాచారం.తెలంగాణకు చెందిన ఓ మహిళా నేత, మాజీ మంత్రి కూడా శ్రీశైలంలో ఒక కాటేజీని నిర్మించారు. నిర్మాణం పూర్తైన మూడు సంవత్సరాల వరకు దాన్ని అధికారులకు అప్పగించలేదు. అధికారులు ఒత్తిడి చేయడంతో ఎట్టకేలకు కాటేజీని అధికారులకు అప్పగించారు. కాటేజీలోని ఒక గదిని ఎవరికీ ఇవ్వొద్దని, తనకు ఉంచాని పట్టుపట్టడంతో అధికారులకు దిక్కుతోచని స్థితి ఎదురవుతోంది. శ్రీశైలంలో కాటేజీలను నిర్మించి ఇంకా దేవస్థానానికి అప్పగించని కాటేజీలను త్వరలో స్వాధీనం చేసుకుంటామని ఆలయ అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే ఆ పక్రియను వేగవంతం చేసినట్లు తెలిపారు.

## బైరోజు సూరజ్ కు గోల్డ్ మెడల్ ప్రదానం

**టీ మీడియా, జూన్ 21, వనపర్తి బ్యూరో :**



వనపర్తి పట్టణానికి చెందిన బైరోజు సూరజ్ కు హరి డీమ్డ్ యూనివర్సిటీ ప్రో ఛాన్సలర్ డా.నర్సిరెడ్డి గోల్డ్ మెడల్ ను ప్రదానం చేశారు. ఇటీవల ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో తొంభై శాతానికి పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు హరి డీమ్డ్ యూనివర్సిటీ వారు బంగారు పతకాలతో సత్కరిస్తామని ప్రకటించారు.ఆ నేపథ్యంలో 982 మార్కులు సాధించిన బైరోజు సూరజ్ ను గోల్డ్ మెడల్ తో,ప్రశంసా పత్రంతో సన్మానించారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం చేగూరు కన్హా శాంతి వనంలో జరిగిన ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మెన్ ప్రొఫెసర్ వి.బాలకృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరు కాగా , జెఎన్ టి యు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కిషన్ కుమార్ రెడ్డి, సిబీఐటి ఇంజనీరింగ్ కళాశాల డీన్ డా. ఎన్. ఎల్. ఎన్.రెడ్డి, తదితరులు అతిథులుగా పాల్గొన్నారు. సూరజ్ కు గోల్డ్ మెడల్ లభించడం పట్ల సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్, ప్రతినిధులు కందూరు నారాయణ రెడ్డి, బైరోజు చంద్ర శేఖర్,డా.శ్యాం సుందర్, బండారు శ్రీనివాస్,గంధం నాగరాజు,శ్రీనివాసులు హర్షం వ్యక్తం చేశారు.

## కస్తూర్బాలో యోగా దినోత్సవం




**టీ మీడియా, జూన్ 21, ముదిగొండ :**

న్యూ లక్ష్మీపురంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఆయుష్ డిపార్ట్మెంట్ ముదిగొండ వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హోమియో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నస్రీన్, ఫార్మాసిస్ట్ శ్రీనివాస్ రావు, మరియు ఎం.ఎల్.హెచ్.పి దేవేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నిత్య జీవితంలో యోగాను ఒక భాగం చేసుకోవడం ద్వారా మానసిక ప్రశాంతత, శారీరక దృఢత్వం లభిస్తుందని, విద్యార్థి దశ నుంచే యోగా సాధన చేయడం వల్ల ఏకాగ్రత పెరుగుతుందని పేర్కొన్నారు.అనంతరం యోగా బోధకులు లక్ష్మీ, వెంకటేశ్ ల ఆధ్వర్యంలో విద్యార్థినులు, పాఠశాల సిబ్బంది కలిసి పలు రకాల ఆసనాలు, ప్రాణాయామం చేశారు.ఈ కార్యక్రమంలో కస్తూర్బా పాఠశాల స్పెషల్ ఆఫీసర్ బండారు ఇందిరా, పి.ఇ.టి సునీత, కస్తూర్బా ఉపాధ్యాయులు సుజాత, రాధ, స్వాతి మరియు విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గదెపాడులో కాలువలు, ముళ్లపొదల తొలగింపు

**టీ మీడియా,జూన్21,సింగరేణి(కారేపల్లి):**



ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామస్థులు,రైతులు గ్రామపంచాయతీకి అందజేసిన దరఖాస్తుల మేరకు గాదెపాడు గ్రామపంచాయతీ పరిధిలో అభివృద్ధి పనులు చేపట్టారు. వ్యవసాయ చేనులకు వెళ్లే దారుల ఇరువైపులా పెరిగిన ముళ్లపొదలు, సర్కారు తుమ్మ చెట్లను తొలగించాలని,అలాగే వర్షాకాలంలో వరద నీరు ఇళ్లలోకి చేరకుండా కాలువలు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరారు.ఈ నేపథ్యంలో గాదెపాడు గ్రామపంచాయతీ పరిధిలోని 2వ,4వ,5వ వార్డుల్లో బొడ్రాయి సెంటర్ నుంచి పెద్ద ఎంకన్న ఇంటి వరకు,అక్కడి నుంచి రహీం ఇంటి వరకు సీసీ రోడ్డు పక్కన సుమారు మీటర్ నర వెడల్పుతో కాలువ తవ్వకం చేపట్టారు.వర్షాకాలంలో ఇళ్లలోకి నీరు చేరకుండా,గ్రామం చివర నుంచి చెరువులోకి వరద నీరు సాఫీగా వెళ్లేలా ఈ కాలువలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.అదే విధంగా రైతులు వ్యవసాయ పనుల కోసం వెళ్లే దారుల్లో ఇబ్బందులు కలిగిస్తున్న ముళ్లపొదలు,సర్కారు తుమ్మ మొక్కలను తొలగించి రాకపోకలకు అనుకూలంగా మార్గాలను సిద్ధం చేశారు.గ్రామంలో వర్షాకాలానికి ముందస్తు చర్యల్లో భాగంగా ఈ పనులు చేపట్టినట్లు గ్రామపంచాయతీ అధికారులు తెలిపారు.




## యోగా దినోత్సవం

**టీ మీడియా, జూన్ 21, వనపర్తి బ్యూరో :**

ప్రపంచ యోగా దినోత్సవం పురస్కరించుకొని వనపర్తి చారిత్రక కట్టడం రాజా బంగ్లా దగ్గర అదివారం మై భారత్ ఓ నిస్వార్ధ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో యోగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా యోగా మన శారీరక మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుందని. ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను భాగం చేసుకోవాలని సూచించారు.నిస్వార్ధ ఆర్గనైజేషన్ సభ్యులు, విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు.


## గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టులకు దరఖాస్తులు

**టీ మీడియా, జూన్ 21 ,పెబ్బేరు :**



వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణం లో గల పిఎం కస్తూరీ బా గాంధీ విద్యాలయం జూనియర్ కళాశాలలో 2026–2027 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియేట్ ఎం ఎల్ టి (మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్) కోర్సు బోధనకు గెస్ట్ ఫ్యాకల్టీ నియామకానికి దరఖాస్తులు కోరుతున్నారు దరఖాస్తుల చివరి తేదీ ఈ నెల 22 వరకు పొడగించినట్లు ప్రత్యేక అధికారి తెలిపారు అర్హత అనుభవం వున్న అభ్యర్థులు ఒరిజినల్ ధ్రువ పత్రాలతో కె జి బి వి కార్యాలయంలో సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## రోడ్డు ప్రమాద వ్యక్తి మృతి



**టీ మీడియా ,జూన్ 21, కూసుమంచి:**

ఎదురెదురుగా రెండు వాహనాలు ఢీకొన్న ఘటనలో తీవ్ర గాయాల పాలైన వ్యక్తి చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందిన సంఘటన మండలంలోని జై గొల్లపల్లి గ్రామంలో చోటు చేసుకుంది గ్రామస్తులు కథనం ప్రకారం గై గొల్లపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి కుంట్ల పుల్లయ్య ( 45, ) మోటార్ మెకానిక్ గా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. మోటార్ సామాన్లు తీసుకొని ద్విచక్ర వాహనంతో మరిపెడ బంగ్లా నుండి గై గొల్లపల్లి వస్తుండగా, ఎదురుగా వెళ్తున్న బొలోరో వాహనం శుక్రవారం తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామ సమీప మూలమలుపు వద్ద ఢీ కొట్టింది. ప్రమాదంలో పుల్లయ్య కు తీవ్ర గాయాలు కాగా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పుల్లయ్య ఆదివారం ఆసుపత్రిలో మృతి చెందాడు మృతుడు పుల్లయ్యకు భార్య రమాదేవి ,కుమారుడు సాయి ,కుమార్తె భార్గవి ఉన్నారు. తిరుమలాయపాలెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## కారేపల్లిలో మాజీ ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు

**టీ మీడియా,జూన్21,సింగరేణి(కారేపల్లి):**
వైరా మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులు,ముఖ్య అనుచరులు కారేపల్లిలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మాజీ ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రజా సేవలో ఆయన చేసిన కృషిని కొనియాడుతూ,ఆయురారోగ్యాలతో మరెన్నో సంవత్సరాలు ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న,నాయకులు భూక్య రాంకిషోర్ నాయక్,జరపల ప్రసాద్,బానోత్ కోటి,వాంకుడోత్ కరణ్ సింగ్,భూక్య రాంకీ,కారేపల్లి ప్రముఖ వ్యాపారవేత్త పిల్లి వెంకటేశ్వర్లు,మహిళా నాయకురాలు పప్పుల నిర్మల,బీఆర్ఎస్ విద్యార్థి విభాగం వైరా అధ్యక్షుడు జూపల్లి రాములు,యువజన నాయకులు దామెర్ల నాగరాజు,సూపర్ అశోక్,గజ్జల సంపత్,తలకలపల్లి శ్రీను,షేక్ మహబూబ్,డీలర్ జాను తదితరులు పాల్గొన్నారు.మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్ నాయకత్వం ప్రజలకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని వారు పేర్కొన్నారు.

## ఆదర్శ కార్మిక నాయకురాలు ఎండి మహబూబి

**టీ మీడియా,జూన్21,సింగరేణి(కారేపల్లి):**



అంగన్వాడీ ఉద్యోగుల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడిన అసలైన కార్మిక నాయకురాలు ఎండి మహబూబి అని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) కారేపల్లి ప్రాజెక్టు కార్యదర్శి దుగ్గి పాపారాణి కొనియాడారు.డ్యూటీలో ఉండగా ప్రమాదవశాత్తు మృతి చెందిన ఎండి మహబూబి తొలి వర్ధంతి సభను కారేపల్లి ప్రాజెక్టు అధ్యక్షురాలు సోమందుల నాగమణి అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా పాపారాణి మాట్లాడుతూ అంగన్వాడీ వ్యవస్థ పేదల ఆరోగ్యం,చిన్నారుల విద్యాభివృద్ధికి కీలకంగా పనిచేస్తోందన్నారు.అయితే అంగన్వాడీ టీచర్లు,హెల్పర్లు అనేక కష్టనష్టాలు ఎదుర్కొంటూ సేవలందిస్తున్నప్పటికీ వారికి సరైన వేతనాలు,సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని విమర్శించారు.సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని,కార్మికుల హక్కుల సాధన కోసం ఎండి మహబూబి ముందుండి పోరాడారని గుర్తు చేశారు.ఆమె ఆశయాలు,పోరాట స్ఫూర్తిని కొనసాగించడమే ఆమెకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు.ప్రస్తుతం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ ఉద్యోగులకు కనీస వేతనాలు,పదవీ విరమణ ప్రయోజనాలు కల్పించడంలో విఫలమవుతున్నాయని,కార్మిక చట్టాల రద్దుతో కార్మికుల భవిష్యత్తు అంధకారంలో పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ పరిస్థితులకు వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ సింగరేణి మండల కన్వీనర్ కే.నరేంద్ర,రైతు సంఘం మండల కార్యదర్శి వజ్జ రామారావు,ఎండీ ఇస్మాయిల్,అంగన్వాడీ నాయకులు రాణి,ఆదిలక్ష్మి,ప్రేమలత, యనమనగండ్ల శ్రీను,ఎస్కే శిలారు తదితరులు పాల్గొన్నారు.



## ప్రొఫెసర్ జయశంకర్‌కు ఘన నివాళులు

- బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం

**టీ మీడియా, జూన్21,సింగరేణి(కారేపల్లి):**
తెలంగాణ సిద్ధాంతకర్త,తెలంగాణ ఉద్యమానికి దిక్సూచి అయిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ వర్ధంతిని పురస్కరించుకుని ఆదివారం సింగరేణి మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ వద్ద ఉన్న తెలంగాణ తల్లి విగ్రహం సమీపంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళు లర్పించారు.ముందుగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించిన నాయకులు,అనంతరం ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో జయశంకర్ చేసిన సేవలను స్మరించుకుంటూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ వాంకుడోత్ జగన్ నాయక్,మాజీ రైతు సమన్వయ మండల అధ్యక్షులు హనుమకొండ రమేష్,మండల నాయకులు తాతా వెంకన్న,డొంకెన రవీందర్,సీనియర్ నాయకులు గంగరబోయిన సత్యం,తెలంగాణ ఉద్యమకారులు సోమందుల నాగరాజు,మాజీ ఉపసర్పంచ్ మణిగొండ నాగేశ్వరరావు,గేటు కారేపల్లి ఉపసర్పంచ్ కందుల శ్రీనివాసరావు,రావోజి తండా మాజీ సర్పంచ్ భూక్య మోహన్,గుగులోత్ జుంకీలాల్,గుగులోత్ భగవాన్‌లాల్, నరేష్,పేర్ని వెంకటేశ్వర్లు,పొక్కిలి యుగంధర్,పోతు రాములు,కొనగడ్ల శ్రీకాంత్,బానోత్ రాజేష్,ఖలీల్ ఖాన్,పిల్లి వెంకటేశ్వర్లు, నాలి రాజు, రామారావు,దేవ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని కొనియాడుతూ జయశంకర్ సేవలను నాయకులు గుర్తు చేసుకున్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా యోగా దినోత్సవ వేడుకలు

(మొదటిపేజీ తరువాయి..)

సంఖ్యలో పాల్గొన్నారు. హైదరాబాద్?లోని రామ్?నగర్?లో బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ సభ్యుడు పూసరాజు నేతృత్వంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, యువకులు యోగాసనాలు చేశారు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్య పరిరక్షణ కోసం అనునిత్యం యోగాసనాలు చేయాలని పేర్కొన్నారు. హైదరాబాద్ అత్తాపూర్‌లోని యాక్టివ్ రూట్స్ స్టూడియోలో ప్రత్యేక యోగా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఇండియాస్ ఫస్ట్ వరల్డ్ కప్ మెడలిస్ట్ అరుణ బుద్ధారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు యోగా సాధకులు, యువత పాల్గొన్నారు.

**ఆరోగ్యానికి ఎంతో మేలు**
యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని మాజీ ఎమ్మెల్యే బేతి సుభాశ్? రెడ్డి అన్నారు. యోగా దినోత్సవం సందర్భంగా నాచారంలోని వాల్యూ జోన్?లో యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే బేతి సుభాశ్? రెడ్డి, బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు రవి నాయక్?లు హాజరయ్యారు. ప్రతిరోజు యోగా సాధన చేయడం ద్వారా ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుందన్నారు.రంగారెడ్డి జిల్లా అత్తాపూర్--హైదర్‌గూడ లక్ష్మీనగర్ పార్కులో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువత, మహిళలు, వృద్ధులు పాల్గొని యోగాసనాలు చేశారు. కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ , ప్రగతి నగర్‌లో యోగా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రజలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని వివిధ యోగా ఆసనాలు చేశారు. మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు.

# మళ్లీ తప్పించుకున్న నీతూబాయి

- గంజాయి క్వీన్ ఇంటిపై బుల్డోజర్ అస్త్రం

**టి మీడియా, జూన్ 21, హైదరాబాద్ బ్యూరో:**
పైకి నిత్యావసరాలు అమ్మే కిరాణా షాపు. లోపల మాత్రం రూ.లక్షల విలువైన గంజాయి వ్యాపారం. విద్యార్థులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులే లక్ష్యంగా సాగుతున్న దందాకు కారణమైన నీతూభాయ్ ఇంటిపై అధికారులు బుల్డోజర్ అస్త్రాన్ని ప్రయోగించారు. అధికారులకు సవాల్ విసురుతున్న గంజాయి క్వీన్ నీతూబాయి నివాసాన్ని అధికారులు నేలమట్టం చేశారు. మత్తు పదార్థాల విక్రయంతో నీతూబాయి పోగేసిన ఆస్తులపై దృష్టి సారించారు.



**తనిఖీల్లో తప్పించుకుంటున్న నీతూబాయి**
హైదరాబాద్ నానక్‌రాంగూడలోని లోథాబస్తీలో ఇంటి ముందు రోడ్డును ఆక్రమించి నిర్మించిన కిరాణ దుకాణం, రేకుల షెడ్డును మున్సిపల్ అధికారులు జేసీబీలతో కూలగొట్టారు. ఆ కిరాణ దుకాణం మాటునే నీతూబాయి గంజాయి విక్రయాలు సాగిస్తున్నట్లు విచారణలో పోలీసులు తేల్చారు. 20కి పైగా గంజాయి విక్రయం కేసుల్లో నిందితురాలిగా ఉన్న నీతూబాయి పోలీసులు, ఈగల్ సిబ్బంది తనిఖీలకు వెళ్లిన ప్రతిసారీ తప్పించుకుంటోంది. అజ్ఞాతంలో ఉంటూ కుటుంబసభ్యులు, అనుచరులతో కలిసి గంజాయి విక్రయాలు సాగిస్తోంది.ఆమెకు సహకరిస్తున్న వారిని పోలీసులు దాదాపుగా అరెస్టు చేసినా, నీతూబాయి మాత్రం చిక్కలేదు. గత రెండేళ్లుగా ఆబ్కారీ శాఖ ప్రత్యేక బృందాలతో ఆమె కోసం గాలిస్తోంది. గత వారం ఆమె నివాసంపై ఆకస్మిక సోదాలకు వెళ్లినప్పుడు 47 మంది వినియోగదారులు పట్టుబడగా, నీతూబాయి మాత్రం తప్పించుకుంది. దర్యాప్తు సంస్థల్ని ముప్పుతిప్పలు పెట్టడాన్ని తీవ్రంగా పరిగణించిన ఈగల్ అధికారులు, మత్తు పదార్థాల విక్రయంతో నీతూబాయి పోగేసిన ఆస్తులపై దృష్టి సారించారు.

**అధిక ఆదాయం కోసం గంజాయి దందా**
హైదరాబాద్ ధూల్‌పేటకు చెందిన నీతూబాయి కొన్నేళ్ల క్రితం కుటుంబంతో కలిసి నానక్‌రాంగూడలోని లోథాబస్తీకి మకాం మార్చింది. తొలుత గుడుంబా వ్యాపారం చేయగా, అధిక ఆదాయానికి ఆశపడి గంజాయి దందా మొదలుపెట్టింది. లోథాబస్తీలోని ఇంటి ముందు స్థలాన్ని ఆక్రమించి కిరాణా దుకాణం ప్రారంభించారు. పేరుకు దుకాణమైనా పదేళ్లుగా గంజాయి విక్రయాలు సాగిస్తోంది. కుటుంబసభ్యులతో కలిసి చిన్న పొట్లాలుగా చేసి అమ్ముతోంది. ఒడిశాలోని మారుమూల ప్రాంతాల్లో కొందరికి డబ్బిచ్చి గంజాయి సాగు చేయిస్తోంది. అనుచరుల ద్వారా హైదరాబాద్‌కు తెప్పించి అమ్ముతోంది.నీతూ బాయి కిరాణ దుకాణం కేంద్రంగానే గంజాయి అమ్మకాలు సాగిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. షాపు ఆక్రమిత స్థలంలో ఉండటంతో దాన్ని మున్సిపల్ అధికారులు కూలగొట్టారు. సమీపంలోని నివాసితులు ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలనూ తొలగించారు. ఈ సందర్భంగా అవాంఛనీయ ఘటనలకు అవకాశం లేకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి కూల్చేశారు.

**అజ్ఞాతంలో ఉంటూ గంజాయి విక్రయాలు**
నీతూబాయిపై 2017 నుంచి 2024 వరకు దాదాపు పదుల సంఖ్యలో కేసులున్నట్లు సమాచారం. 2023లో అరెస్టు చేయగా, ఆమెకు సంబంధించిన 16 బ్యాంకు ఖాతాల్లో రూ.1.53 కోట్ల నగదు, రూ.2 కోట్ల విలువైన స్థిరాస్తులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అయినా దందా ఆపలేదు. చివరిసారిగా 2024 మార్చిలో ఈగల్ ఆపరేషన్‌కు చిక్కగా రూ.34.40 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. పీడీ యాక్ట్ నమోదు చేసి జైలుకు పంపారు. జైలుకెళ్లి బయటకొచ్చిన గతేడాదిగా అజ్ఞాతంలో ఉంటూ గంజాయి విక్రయిస్తున్నట్లు తేలింది. పరారీలో ఉన్న నీతూబాయి కోసం ఈగల్, ఆబ్కారీ బృందాలు ఏడాది కాలంగా గాలిస్తున్నాయి.

## బసవతారకం ఆసుపత్రి రజతోత్సవ వేడుకలు

(మొదటిపేజీ తరువాయి..)

ఆర్థిక సాయంతో రూపుదిద్దుకున్న ఈ ఆసుపత్రిని 2000 సంవత్సరంలో అప్పటి ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి 100 పడకల సామర్థ్యంతో ప్రారంభించారు. కాలక్రమేణా సేవల విస్తరణతో నేడు 650 పడకల అత్యాధునిక మల్టీ-స్పెషాలిటీ క్యాన్సర్ కేర్ సెంటర్‌గా దేశంలోనే అగ్రగామిగా నిలిచింది.

**తండ్రి ఆశయాన్ని కొనసాగిస్తున్న బాలకృష్ణ :** ప్రస్తుతం నందమూరి బాలకృష్ణ ఈ సంస్థకు ఛైర్మన్ మరియు మేనేజింగ్ ట్రస్టీగా వ్యవహరిస్తూ తన తండ్రి ఆశయాన్ని ఒక పవిత్ర యజ్ఞంలా ముందుకు తీసుకెళ్తున్నారు. ఆయన సారథ్యంలో ఈ ఆసుపత్రి ఏటా సుమారు 3 లక్షల మందికి పైగా అవుట్ పేషెంట్లకు, 90 వేల మంది ఇన్ పేషెంట్లకు సేవలు అందిస్తోంది. ఇక్కడికి వచ్చే రోగులలో 65 శాతానికి పైగా పేద వర్గాల వారే కావడం విశేషం. ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్ వంటి ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూ వేలాది మందికి ఉచితంగా వైద్యం అందిస్తున్నారు. ఇప్పటివరకు ఇక్కడ 8 వేలకు పైగా క్లిష్టమైన క్యాన్సర్ సర్జరీలు, 86 బోన్ మ్యారో మార్పిడి చికిత్సలను విజయవంతంగా పూర్తి చేశారు.
కేవలం ఆసుపత్రికే పరిమితం కాకుండా, క్యాన్సర్ వ్యాధిపై గ్రామీణ ప్రాంత ప్రజల్లో అవగాహన కల్పించేందుకు యాజమాన్యం ప్రత్యేక మొబైల్ స్క్రీనింగ్ బస్సులను నడుపుతోంది. దీని ద్వారా మారుమూల పల్లెలు, గిరిజన ప్రాంతాలలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రాథమిక దశలోనే వ్యాధిని గుర్తిస్తున్నారు. సర్జికల్, మెడికల్, రేడియేషన్ ఆంకాలజీ విభాగాలలో దాదాపు 250 మంది నిపుణులైన డాక్టర్లు ఇక్కడ సేవలందిస్తున్నారు. సోమవారం నాడు జరగబోయే ఈ చారిత్రాత్మక రజతోత్సవ వేడుకల్లో సీఎం చంద్రబాబుతో పాటు ఇరు రాష్ట్రాల రాజకీయ నేతలు, సినీ గ్లామర్, వైద్య రంగ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆసుపత్రి పాతికేళ్ల నిరంతర సేవలను కొనియాడనున్నారు.

## గ్రంథాలయ భవన నిర్మాణానికి ఎంపీ వద్దిరాజు రవిచంద్ర 15 లక్షల విరాళం

- పత్రాన్ని అందుకున్న సర్పంచ్ సలీమా, ఖాసీం బాబు

**టీ మీడియా, జూన్21 ,ముదిగొండ :**
ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం న్యూ లక్ష్మీపురం గ్రామ విద్యాభివృద్ధికి సరికొత్త బాటలు పడనున్నాయి. గ్రామంలో అత్యాధునిక గ్రంథాలయ భవన నిర్మాణానికి గాను బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అత్యంత ఉదారతతో భారీ ఆర్థిక చేయూతను ప్రకటించారు.
న్యూ లక్ష్మీపురంలో గ్రంథాలయం నిర్మించాలనే సర్పంచ్ సలీమా మరియు గ్రామస్థుల ఆకాంక్షను గుర్తించిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, తన ఎంపీ నిధుల నుండి ?15 లక్షలు మంజూరు చేశారు. ఇందుకు సంబంధించిన అధికారిక నిధుల మంజూరు పత్రాన్ని ఆదివారం సాయంత్రం న్యూ లక్ష్మీపురం సర్పంచ్ సలీమా బేగం , ఆమె భర్త, ప్రముఖ బీఆర్ఎస్ నాయకుడు ఖాసీం బాబులకు ఎంపీ రవిచంద్ర స్వయంగా అందజేశారు.



**గ్రామాభివృద్ధికి ఎంపీ వద్దిరాజు పూర్తి హామీ**
ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు, నిరుద్యోగ యువతీ యువకులకు గ్రంథాలయాలు ఎంతో ప్రయోజనకరంగా మారుతాయని, వారు ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు ఇవి దోహదపడతాయని ఆకాంక్షించారు. కేవలం గ్రంథాలయ భవనానికే పరిమితం కాకుండా, రాబోయే రోజుల్లో న్యూ లక్ష్మీపురం గ్రామాభివృద్ధికి తన వంతు సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని సర్పంచ్ సలీమా, ఖాసీం బాబులకు ఎంపీ రవిచంద్ర ఈ సందర్భంగా ప్రత్యేకంగా హామీ ఇచ్చారు.

**కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్**
తమ గ్రామంపై ప్రత్యేక శ్రద్ధ చూపి, అడగ్గానే గ్రంథాలయ భవన నిర్మాణానికి ?15 లక్షల భారీ నిధులు కేటాయించినందుకు గాను సర్పంచ్ సలీమా బేగం మరియు బీఆర్ఎస్ నాయకుడు ఖాసీం బాబుల వారి తనయుడు సమీర్ ఎంపీ వద్దిరాజు రవిచంద్రకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఎంపీ రవిచంద్ర అందించిన ఈ చేయూతతో న్యూ లక్ష్మీపురం రూపురేఖలు మారడమే కాకుండా, విద్యార్థులకు గొప్ప భవిష్యత్తు లభిస్తుందని వారు హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**టి మీడియా, జూన్ 21,మహబూబ్ నగర్:**
విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి. ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 21 ప్రభాతవార్త యోగా మన పూర్వీకుల దైనందిన జీవితంలో కీలక భాగమై ఉండగా, నేడు అదే యోగాను ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు అనుసరిస్తున్నాయని ప్రభుత్వ విప్, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మినిస్ట్రీ ఆఫ్ ఆయూష్ ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ నగరంలోని పిల్లల మర్రిలో నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ఆయన మహబూబ్ నగర్ ఎంపి డికె అరుణతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతదేశానికి చెందిన యోగా సంప్రదాయాన్ని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లడంలో ఐక్యరాజ్యసమితి లో ఆమోదించిన తీర్మానం కీలకమని పేర్కొన్నారు. భారత ప్రభుత్వం ప్రతిపాదించిన యోగా తీర్మానానికి 193 దేశాల్లో 177 దేశాలు మద్దతు ఇవ్వడం యోగాకు ఉన్న విశ్వవ్యాప్త ప్రాధాన్యతను తెలియజేస్తుందని చెప్పారు. యోగా వల్ల కలిగే ప్రయోజనాలను ప్రపంచవ్యాప్తంగా శాస్త్రవేత్తలు కూడా పరిశోధనల ద్వారా నిరూపించారని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా యోగా ప్రాముఖ్యత పెరిగినప్పటికీ, మనం దానిని ప్రతిరోజూ ఆచరించడంలో కొంత వెనుకబడుతున్నామని అభిప్రాయపడ్డారు.బిజీ జీవితంలో కనీసం రోజుకు 30 నుంచి 40 నిమిషాలు యోగా, ప్రాణాయామం లేదా ధ్యానం కోసం కేటాయిస్తే శరీరానికి, మనసుకు ఎంతో మేలు జరుగుతుందని సూచించారు. ముఖ్యంగా మహిళలు ఎదుర్కొనే అనేక ఆరోగ్య సమస్యలకు యోగా సమర్థవంతమైన పరిష్కారమని పేర్కొన్నారు. మన పూర్వీకులు అందించిన ఈ అమూల్యమైన సంపదను కాపాడుకుంటూ, ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకుంటే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. యోగ దేశ సంస్కృతి.. యోగ భారతదేశ గొప్ప సంస్కృతి అని, యోగాతో ఆరోగ్యం ఏకాగ్రత మానసిక ఉల్లాసం కలిగిస్తుందని మహబూబ్నగర్ ఎంపీ డీకే అరుణ అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతిరోజు అరగంట యోగ చేయాలని, దీంతో అనేక ఒత్తిడిలను అధిగమించవచ్చన్నారు. 26న నషా ముత్తు భారత్ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా నిర్వహిస్తుందని, డ్రగ్స్ బారిన పడితే జీవితం నాశనం అవుతుందని, యువత ఏ దేశ భవిష్యత్తు కాబట్టి యువతను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వికసిత్ భారత్ లక్ష్యంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నగర మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బెక్కెరి మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ రామాంజులు రెడ్డి, బిజెపి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షుడు పి శ్రీనివాస్ రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యురాలు పద్మజా రెడ్డి, బిజెపి కార్పొరేటర్ కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఇంజినీరింగ్ ఫీజుల్లో గందరగోళం

(మొదటిపేజీ తరువాయి..)

ఆశ్రయించాయి. దీంతో కోర్టు మొదట నిర్ణయించిన ఫీజునే అమలు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. తాజాగా ఇంకో ఏడు కాలేజీలూ హైకోర్టును ఆశ్రయించగా వాటి ఫీజులపై మరోసారి విచారణ జరపాలని న్యాయస్థానం టీఏఎఫ్?ఆర్?సీని ఆదేశించింది. జులై 10 లోపు ఇంజినీరింగ్ తొలి విడత సీట్లను కేటాయించనున్నారు. కానీ మరో 10 నుంచి 15 కళాశాలలు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయనున్నాయని ఇంజినీరింగ్ యాజమాన్యాల సంఘం నేత పేర్కొన్నారు.

**షరతులు విధించి మరీ కౌన్సెలింగ్**
కళాశాలలు విడతల వారీగా హైకోర్టును ఆశ్రయిస్తుండటంతో విద్యాశాఖ గత విద్యా సంవత్సరంలో పాటించిన షరతులే విధించింది. ప్రస్తుతానికి గతంలో నిర్ణయించిన ఫీజునే చెల్లించాలని, ప్రభుత్వం, హైకోర్టుల ఆదేశాల ఆధారంగా చివరి ఫీజు ఉంటుందని ప్రవేశాల కన్వీనర్? వెబ్?సైట్?లో నోటీస్? పెట్టనున్నారు. మరోవైపు విద్యాశాఖ సైతం న్యాయస్థానం తీర్పును సవాల్ చేయనుంది.

**బీటెక్ సీట్లు పెరిగే అవకాశం**
రాష్ట్రవ్యాప్తంగా ఈ సంవత్సరం బీటెక్? సీట్ల సంఖ్య కొంత పెరిగే అవకాశం ఉంది. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. గత సంవత్సరం కన్వీనర్, యాజమాన్యం కోటా సీట్లు మొత్తం 1,25,345 ఉన్నాయి. ఈసారి అందుబాటులోకి వచ్చిన కొత్త కోర్సులు, ఇప్పటికే అందుబాటులో ఉన్న కోర్సుల్లో అదనపు సీట్ల కోసం పలు కాలేజీలు అఖిల భారత సాంకేతిక విద్యామండలికి దరఖాస్తు చేశాయి. దీంతో 15 వేల సీట్లను ఏఐసీటీఈ మంజూరు చేసింది.

**కొత్త కోర్సులు, అదనపు సీట్లు వస్తే తనిఖీ చేయాల్సిందే**
జేఎన్?టీయూహెచ్?, ఉస్మానియా యూనివర్సిటీ ఇంజినీరింగ్ కళాశాలలను తనిఖీ చేసినా, గత సంవత్సరం బ్రాంచీలు, సీట్ల ఆధారంగానే పూర్తి చేశాయి. ప్రస్తుతం కొత్త కోర్సులు, అదనపు సీట్లు వస్తే మళ్లీ తనిఖీ చేయాల్సి ఉంటుంది. ఆ అదనపు సీట్లకు అనుగుణంగా అధ్యాపకులు, ల్యాబ్?లు, ఇతర నిబంధనలు పాటిస్తేనే కొత్త సీట్లకు అనుమతి దక్కుతుంది. ఒకవేళ అదనపు సీట్లు వచ్చినా రెండో విడత కౌన్సిలింగ్?లో మాత్రమే అవి చేరే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. జూన్? 19 నుంచి మొదటి విడత కౌన్సిలింగ్ ప్రక్రియ మొదలవుతుంది. 25 నుంచి వెబ్? ఆప్షన్లు ఇచ్చుకోవచ్చు. గత సంవత్సరంలోనూ రెండో విడత కౌన్సిలింగ్?లోనే 7,650 సీట్లకు సర్కారు అనుమతి ఇచ్చింది.



## నైపుణ్యశీలి వీరయ్య మేస్త్రి

- పల్లె నుండి పట్నం వరకు పునాదిరాళ్లు
- అందరివాడిగా అభిమానాన్ని చూరగొన్న మేస్త్రి వీరయ్య

**టి మీడియా, జూన్ 21, కారేపల్లి**
కారేపల్లి మండలంలో ఆధునిక భవన నిర్మాణం అంటే గుర్తుకొచ్చేది వీరయ్య మేస్త్రి (చిత్తలూరి వీరయ్య). శ్రమించే తత్వం, శ్రమజీవులకు ఇచ్చే గౌరవం ఆయన ఉన్నతికి పునాది వేసింది. అన్ని హంగులు, ఆధునిక వాస్తు కు అనుగుణంగా ఇంటి నిర్మాణం చేయటంలో దిట్ట. భవన నిర్మాణంలో రాజీ లేని తనమే కారేపల్లి మండలంలో నిర్మాణ రంగాన్ని శాసించేలా చేసింది. చెప్పిన సమయానికి బడ్జెట్ మించకుండా నిర్మాణం చేసి భవన నిర్మాణ యాజమానులకు భరోసా నిలిచేవారు. మస్తాన్ మేస్త్రి శిష్యుడిగా నిర్మాణ రంగంలోకి అడుగుపెట్టిన వీరయ్య గురువును మించిన శిష్యుడుగా పేరు తెచ్చుకున్నాడు.

**పల్లె నుండి పట్నం వరకు పునాది**
ఇల్లు నిర్మాణం చేసుకునేవారు తప్పకుండా వీరయ్య మేస్త్రి తో ఇల్లు కట్టించుకోవాలనే కోరికను వెలిబుచ్చేవారు. భవన నిర్మాణ యజమానుల నమ్మకాన్ని చూరగొనటమే కాకా, తన కింద పనిచేసే కార్మికుల పట్ల ఆప్యాయత చూపుతూ అవసరాలను తీర్చేవారు. దీంతో వీరయ్య మేస్త్రి అంటే భవన యజమానులకు, భవన కార్మికులకు చెప్పలేనంత అభిమానం. నాణ్యత, నైపుణ్యత లను పునాది చేసుకోవడం తో వీరయ్య మేస్త్రి పనితనం పట్టణాల వరకు ఎగబాకింది. కారేపల్లి తో పాటు ఖమ్మం పట్టణంలో అనేక ఆధునిక హంగులు గల ఇళ్ల నిర్మాణం చేసి అందరితో శభాష్ అనిపించుకున్నాడు

**భవన నిర్మాణ సంఘం నేతగా...**
వామపక్ష ప్రజాతంత్ర భావాలతో చైతన్యం గల విశ్వనాథపల్లి గ్రామ వాసిగా వామపక్ష భావాలు పునికి పుచ్చుకున్న వీరయ్య మేస్త్రి సింగరేణి మండల భవన నిర్మాణ కార్మిక సంఘం నేతగా పని చేశారు. భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా రావలసిన సదుపాయాలు కల్పనకు, నిర్మాణంలో కార్మికులకు కలిగే అసౌకర్యాలపై నిరంతరం పనిచేశారు. ప్రస్తుతం భవన నిర్మాణ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులుగా ఉంటూ సంఘాన్ని అన్ని రంగాలకు విస్తరించి బలోపేతం కోసం కృషి చేశారు. ఖమ్మంలో భవన నిర్మాణ పనులు పూర్తి చేసుకొని వస్తున్న క్రమంలో రోడ్డు ప్రమాదంలో వీరయ్య మేస్త్రి తీవ్రంగా గాయపడి నెల రోజులు ఆసుపత్రిలో మృత్యుతో పోరాడి అశువులు బాశారు. ఆయనకు ఇది వీడ్కోలు పలకడానికి కార్మిక రంగం వందలాదిమంది తరలి రావటంతో కారేపల్లి కన్నీటి పర్వంతమైనది. అందరి హృదయాలలో స్థానం దక్కించుకున్న వీరయ్య మేస్త్రి ఏ ప్రముఖ రాజకీయ నేతకు దక్కని గౌరవ వందనాన్ని దక్కించుకున్నారు.

**నేడు సంస్మరణ సభ**
అందరివాడైన వీరయ్య మేస్త్రి సంస్మరణ సభను సోమవారం నిర్వహించడానికి భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు సిద్ధమైంది. దానికి అనుగుణంగా కారేపల్లి క్రాస్ రోడ్ లో స్థూపం నిర్మాణం జరిపి ఆవిష్కరణకు భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు కేలోత్ రవి, శనగ రాంబాబు సిఐటియు గౌరవ అధ్యక్షులు మక్కా సీతారాములు నాయకత్వంలో ఏర్పాట్లు పూర్తి చేశారు. సిఐటియు నేతలతో స్థూప ఆవిష్కరణ చేయనున్నట్లు వారు తెలిపారు.